Downloaded from https:// www.studiestoday.com

Free

# జాబిలి-3

## తెలుగు వాచకం

### మూడో తరగతి



తెలంగాణ ప్రభుత్వం

మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

CHILD LINE 1098 NIGHT & DAY

24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు



Downloaded from https:// www.studiestoday.com

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

## పాఠంలో కింది బొమ్మలున్నచోట సూచించిన విధంగా చేయండి.



I. వినండి - ఆలోచించి చెప్పండి.



II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి.




III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి.



IV. పదజాలం



V. సృజనాత్మకత



VI. భాషను గురించి తెలుసుకుందాం



VII. ప్రాజెక్టు పని



నేనివి చేయగలనా?

## బాలల్లారా బంగరు కొండల్లారా!



డా॥ కపిలవాయి లింగమూర్తి

బాలల్లారా బంగరు కొండల్లారా!
భారత జాతికి నేతలు మీరే
భావి తరాలకు బాటలు మీరే
మన దేశానికి సంపద మీరే
మానవత్వపు మచ్చులు మీరే ॥ బాలల్లారా ॥

శాంతి దేవతకు రక్షణ మీరే
క్రాంతి పథాన రథములు మీరే
అమాయకతకు అంచులు మీరే
ఆనందానికి అవధులు మీరే ॥ బాలల్లారా ॥


ఇంటింటికిని జ్యోతులు మీరే
ఈశ్వరునకును ప్రీతులు మీరే
మర్మము లెరుగని మనుషులు మీరే
ధర్మమునకు ఆలంబన మీరే ॥ బాలల్లారా ॥

కపటము లెరుగని కర్తలు మీరే
నెపములు నేర్వని నేర్పరి మీరే
నిర్మలమునకు నెలవులు మీరే
నిందలెరుంగని బాబులు మీరే ॥ బాలల్లారా ॥

గౌతమ బుద్ధుని సుద్దులు మీరే
గాంధి తాత వారసులు మీరే
ఎంతగ ఎంతగ ఎదిగినగాని
అంతగ అంతగ ఒదుగుడి మీరు ॥ బాలల్లారా ॥

మల్లెపూవు వలె ఎడద తెల్లగా
మంచు బిందువటు మనసు చల్లగా
అప్పుడె విరిసిన మల్లెపూవులై
ఇప్పుడె కురిసిన హిమ బిందువులై ॥ బాలల్లారా ॥

లౌక్యములకును లోబడకుండ
బాల్యము నటులే భద్రపరచుక
మానవ జన్మ లభించినందుకు
మహానందమును పొందండి ॥ బాలల్లారా ॥



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# జాబిలి - 3

## తెలుగు వాచకం

## మూడో తరగతి

### సంపాదకులు

**సువర్ణ వినాయక్**
కో- ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక,
పాఠ్య పుస్తక విభాగం.
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**డా॥ దహగాం సాంబమూర్తి**
విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ
ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్లు.

**డా॥ పత్తిపాక మోహన్**
సహాయ సంపాదకుడు, (తెలుగు విభాగం),
కార్యక్రమాధికారి, ఎన్.బి.టి. ఇండియా, హైదరాబాద్.

**ఆచార్య బన్న అయిలయ్య**
తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం,
వరంగల్లు.

**దేశపతి శ్రీనివాస్**
కవి, గాయకుడు, ప్రత్యేక అధికారి
ముఖ్యమంత్రి కార్యాలయం,
తెలంగాణ, హైదరాబాద్.

**డా॥ ఎస్. రఘు**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

### విషయ నిపుణులు

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి**
విశ్రాంత ఆచార్యుడు, సలహాదారు
పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్.

**డా॥ ఎమ్. భూపాల్**
బాల సాహితీవేత్త,
అంబర్‌పేట, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**ఎస్. జగన్నాథరెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్య పరిశోధన
శిక్షణ సంస్థ,
తెలంగాణ, హైదరాబాదు.

**కె. కృష్ణమోహన్‌రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక
పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ,
తెలంగాణ, హైదరాబాదు.

**బి. సుధాకర్**
సంచాలకులు
ప్రభుత్వ పాఠ్యపుస్తక
ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్.

విద్య వల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

**నా తెలంగాణ కోటి రత్నాల వీణ**

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impression 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ముందుమాట

ఎన్నో పోరాటాల ఫలితంగా మనం కోరుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న తేదీన ఆవిర్భవించింది. మన రాష్ట్రంలో మన సంస్కృతితో కూడిన పాఠ్య పుస్తకాల ఆధారంగా మన పిల్లలు నేర్చుకోవాలి. మన సంస్కృతి, మన చరిత్ర, మన గొప్పతనం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠాలను నిర్ణయించడానికి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం ఉన్న పాఠ్య పుస్తకాన్ని సమీక్షించి తెలంగాణ ముద్ర ఉండేలా వాచకాన్ని రూపొందించారు. తెలంగాణ రాష్ట్రంలో మన పిల్లల కోసం రూపొందిన తొలి వాచకం ఇది.

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం – 2009 అమలులోకి వచ్చినందున పిల్లలందరు నాణ్యమైన విద్యను పొందే హక్కును కలిగి ఉన్నారు. పాఠశాల విద్యలో ప్రాథమిక తరగతులు పునాది వంటివి. 2వ తరగతి పూర్తయ్యే సరికి పిల్లలు చదువడం, రాయడం చేయగలగాలి. వీరికి 3వ తరగతి నుండి భాషలోని వివిధ రూపాలకు చెందిన పాఠాలను చదువడం, అర్థం చేసుకోవడం, సొంతంగా రాయగలగడం వంటివి చేయడానికి అనుగుణంగా పాఠ్య పుస్తకం రూపొందాలి. దీన్ని దృష్టిలో పెట్టుకొని 3వ తరగతి వాచకాన్ని రూపొందించారు.

ఈ పాఠ్య పుస్తకం భాషా సామర్థ్యాలైన వినడం, అర్థం చేసుకోవడం, సందర్భోచితంగా మాట్లాడడం, చదివి అర్థం చేసుకొని వ్యక్తపరచడం, సొంతంగా రాయడం, సృజనాత్మకంగా వ్యక్తీకరించడం, పదజాలం మీద పట్టు ఏర్పరుచుకోవడం, భాషను గురించి తెలుసుకోవడం వంటి సామర్థ్యాలను సాధించేలా నూతన పాఠ్య పుస్తకాన్ని రూపకల్పన చేశారు. ఇందుకోసం దైనందిన జీవన వ్యవహారాల్లో ఉన్న భాషా వ్యవహార రూపాలు – అంటే పాటలు, గేయాలు, కథలు, వ్యాసాలు, పద్యాలు మొదలైన వాటిని పాఠ్యాంశాలుగా చేర్చారు.

పిల్లలందరు చదువడం, రాయడం తప్పనిసరిగా చేయగలగడానికి పాఠ్య పుస్తకం ప్రారంభంలో సంసిద్ధత పాఠాలను చేర్చారు. తరువాతనే పాఠాలు ప్రారంభం అవుతాయి.

ప్రతి పాఠానికి ముందు పిల్లల చేత మాట్లాడించడం, చర్చించడం ద్వారా పాఠ్యాంశం వైపు వాళ్లను ఉన్ముఖులను చేయడానికి బొమ్మలు, ప్రశ్నలు ఉన్నవి. పిల్లలకు పఠనాభిరుచి పెరగడానికి చదువడం ఒక అలవాటుగా మారడానికి చదువు–ఆనందించు శీర్షికతో కథలు, గేయాలు కూడా చేర్చారు.

పిల్లలు పాఠ్య పుస్తకానికి పరిమితం కాకుండా గ్రంథాలయ పుస్తకాలు, అదనపు పఠన సామాగ్రిని చదువడానికి వీలుగా అభ్యాసాలలో ప్రాజెక్టు పనులు ఉన్నవి. పాఠం పూర్తి కాగానే పిల్లలు తాము ఏవి చేయగలరో తెలుసుకొనడానికి "నేనివి చేయగలనా?" అనే అభ్యాసం ఉన్నది. దీనివల్ల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏమి నేర్చుకోవాలో , ఎంత వరకు నేర్చుకున్నారో తెలుసుకొనడానికి వీలవుతుంది. పాఠ్య పుస్తకం చివర అకారాది క్రమంలో "పదాలు – అర్థాలు" పట్టిక ఇచ్చారు. దీనివల్ల పిల్లలకు తెలువని మాటలకు అర్థాలు, నిఘంటువు చూసి తెలుసుకునే అలవాటు ఏర్పడుతుంది.

ఎంత మంచి పాఠ్య పుస్తకమైనా ఉపాధ్యాయునికి సాటి రాదు. ఉపాధ్యాయుడు దీన్నొక సాధనంగా మాత్రమే ఉపయోగించుకోవాలి. ఉపాధ్యాయుడు బోధకుడి పాత్రకే పరిమితం కాగూడదు. పిల్లల చేత ఆలోచింప జేయాలి. అట్లాగే, పిల్లలు తమ ఇంటి భాషలో మాట్లాడేటట్లు ప్రోత్సహించాలి.

పిల్లల భాషను గౌరవించాలి. తరగతి గదిలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తపరచాలి. సొంతంగా రాసేలా చూడాలి. పాఠశాలలోని గ్రంథాలయ పుస్తకాలు, ఇతర పుస్తకాలు, వార్తా పత్రికలు వంటి వాటిని పిల్లలతో చదివించాలి. వాటి గురించి మాట్లాడించాలి..

పాఠ్య పుస్తక రూపకల్పనకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన **తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి, పాఠశాల విద్యాశాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారికి, పూర్వ విద్యాశాఖ మంత్రి శ్రీ జగదీశ్ రెడ్డి గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి రంజీవ్.ఆర్.ఆచార్య గారికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా॥ కె.వి. రమణాచారి గారికి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీ టి.చిరంజీవులు గారికి ధన్యవాదాలు.** దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, కమిటీ సభ్యులు, చిత్రకారులకు, (డి.టి.పి.) లే–అవుట్ చేసిన వారికి, పాఠ్య ప్రణాళికా విభాగ సభ్యులకు అభినందనలు.

మన రాష్ట్రంలో వస్తున్న తొలి వాచకం కాబట్టి విజ్ఞులు, విద్యావేత్తలు తమ సలహాలు సూచనలను ఎస్.సి.ఇ.ఆర్.టి.కి అందజేయవచ్చు. వీటిని పరిశీలించి మలి ముద్రణలో తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ వాచకం పిల్లలలో భాషా సామర్థ్యాలు పెంపొందించుటకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

తేది: 31–01–2015 — రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ

స్థలం : హైదరాబాద్. — తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉపాధ్యాయులకు సూచనలు

- చదువడం, రాయడం చేయగలిగిన పిల్లలను దృష్టిలో పెట్టుకొని పాఠాలు ఎంపిక చేశారు. అయితే పాఠశాల ప్రారంభంలో పిల్లలందరు చదువడం, రాయడం చేయగలగడానికి వీలుగా పాఠాలకు ముందు 10 సంసిద్ధత పాఠాలు ఉన్నవి.
- సంసిద్ధత పాఠాలు చిత్రాల రూపంలో ఉన్నవి. వీటి ఆధారంగా సరళ పదాలు, గుణింత పదాలు, ఒత్తు పదాలు, వాక్యాలు, పేరాలు రాసేటట్లు అభ్యాసాలు ఉన్నవి. వీటిని జూన్, జులై మాసాలలో పూర్తి చేయాలి. పాఠాల బోధన ఆగస్టు మాసం నుండి ప్రారంభం కావాలి.
- సంసిద్ధత పాఠాలకు, ఒక్కొక్క దానికి 3 పీరియళ్ళను వినియోగించుకోవాలి. ( ఒక పీరియడ్ అంటే 90 నిమిషాలు).
- మొదటి పీరియడ్‌లో చిత్రం గురించి మాట్లాడించాలి. వర్ణమాల / గుణింతాల చార్టు ఆధారంగా పదజాల నిర్మాణంపై అభ్యాసం కల్పించాలి. మిగతా రెండు పీరియడ్లలో మిగిలిన అభ్యాసాలు చేయించాలి.
- పుస్తకంలో 14 పాఠాలు ఉన్నవి. ఒక్కొక్క పాఠానికి సగటున 12 పీరియళ్ళు అవసరమవుతాయి. అనగా 168 పని దినాలను దృష్టిలో పెట్టుకొని పాఠాలను పొందుపరిచారు.
- పుస్తకంలో సంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా ఉన్నది. ప్రతి పాఠంలో ఇందుకనుగుణంగా సామర్థ్యాల వారిగా అభ్యాసాలున్నవి. వీటిని చేయించుట ద్వారా విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి పిల్లలు సామర్థ్యాలు సాధించేటట్లు చూడాలి.
- తెలుగు భాష బోధనకు ప్రతిరోజు 90 నిమిషాల పీరియడ్ ఉంటుంది. మొదటి 45 నిమిషాలలో పిల్లలకు బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. రెండవ 45 నిమిషాలలో ఆ రోజు బోధించిన దాని ఆధారంగా పిల్లలకు అభ్యాసం కల్పించాలి. అనగా పిల్లలకు చదువడం, రాయడం వంటి కృత్యాలు నిర్వహించాలి. వీటిని ఉపాధ్యాయుడు పరిశీలించి సరిదిద్దాలి.
- ఒక పాఠానికి కేటాయించిన 12 పీరియళ్ళను విభజించుకోవాలి. అంటే మొదటి పీరియడ్‌లో ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడం, పాఠం ఉద్దేశం చెప్పడం, వీటి ఆధారంగా పిల్లలతో పదాలు, వాక్యాలు రాయించాలి.
- 2వ పీరియడ్‌లో "పిల్లలూ! ఇట్లా చేయండి!" పట్టికలో ఇచ్చిన కృత్యాలను నిర్వహించాలి. తరువాత దీని ఆధారంగా చదువడం, రాయడంపై అభ్యాసం కల్పించాలి.
- 3, 4, 5 పీరియడ్లలో పాఠం బోధించడం అంటే పాఠంలోని విషయాన్ని అవగాహన కల్పించాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడుగాలి. తరువాత పాఠంలోని విషయం ఆధారంగా చదువడం, రాయడం, పదజాలం వంటి సామర్థ్యాలపై అభ్యాసం కల్పించాలి.
- 6వ పీరియడ్ నుంచి 12వ పీరియడ్ వరకు "ఇవి చేయండి" లోని సామర్థ్యాల వారిగా ఇచ్చిన అభ్యాసాలను రోజుకొకటి చొప్పున చేయించాలి. అంటే మొదటి 45 నిమిషాలలో ఎట్లా చేయాలో అర్థం చేయించి, రెండవ 45 నిమిషాలలో పిల్లలతో సొంతంగా రాయించాలి.
- ప్రతిరోజు ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించడానికి వీలుగా పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి. తెలుగులో పాఠ్య ప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

    1. పాఠం పేరు :
    2. పాఠం బోధించడానికి అవసరమైన పీరియడ్లు :
    3. సాధించాల్సిన సామర్థ్యాలు :


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. పీరియళ్ళ వారీ విభజన :

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం మొదటి 45 ని॥లు | బోధించే వ్యూహం | సామాగ్రి వనరులు | రెండవ 45 ని॥లలో పిల్లలకు కల్పించాల్సిన అభ్యాసం |
|---|---|---|---|---|
| | | | | |

5. పాఠ్య బోధనకు అవసరమైన అదనపు సమాచార సేకరణ (ఉపాధ్యాయుని తయారీ) :

6. పాఠం బోధించిన అనంతరం ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు (అనుభవాలు, అనుభూతులు) :

- పిల్లలు ఎట్టి పరిస్థితిలో గైడ్లు, స్టడీ మెటీరియల్ వంటి వాటిలో చూసి రాయకూడదు. సొంతంగా రాయాలి. ఇట్లా రాసిన వాటిని ఉపాధ్యాయుడు సరిదిద్దాలి.
- అట్లాగే "నేనివి చేయగలనా!" శీర్షికలోని అంశాలలో ఒక్కొక్క అంశాన్ని ఎంత మంది పిల్లలు చేయగల్గారో పరిశీలించాలి. ప్రత్యామ్నాయ బోధన నిర్వహించాలి.
- పిల్లలతో రాయించే అంశాలను అభ్యాస పీరియడ్‌లోనే పూర్తి చేసేటట్లు చూడాలి. దానిపైన చర్చ నిర్వహించాలి.
- పాఠ్యపుస్తకంతో పాటు పాఠశాలలోని వానచినుకులు, కథలు, కథావాచకాలు, కథల పుస్తకాలు వంటి బాలసాహిత్య పుస్తకాలను చదివించాలి. వాటి గురించి డైరీలో రాయించాలి. మాట్లాడించాలి.
- ప్రాజెక్టు పనులు, సృజనాత్మకతకు సంబంధించిన కృత్యాలను గురించి పూర్తి తరగతి కృత్యంగా అవగాహన కల్పించాలి. జట్టుపనులుగా చేయించాలి. వాటిపైన చర్చ నిర్వహించాలి. తర్వాత 45 ని॥లు పీరియడ్‌లో పిల్లల చేత వ్యక్తిగతంగా రాయించాలి. వీటిని రాయడానికి పుస్తకంలో స్థలం సరిపోదు. కాబట్టి నోటు బుక్కులో రాయించాలి.
- పిల్లలు రాసిన స్వీయరచన / సృజనాత్మక వ్యక్తీకరణ / ప్రాజెక్టు పనుల ఆధారంగా ఒక్కో పాఠానికి ఒక పుస్తక సంకలనాన్ని తయారు చేయాలి. వాటిని ప్రదర్శించాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నవి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా జులై, ఆగస్ట్, నవంబర్, ఫిబ్రవరి మాసాలలో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. ఇందుకోసం 1. పిల్లల భాగస్వామ్యం ప్రతిస్పందనలు (చదివిన అంశం గురించి మాట్లాడడం), 2. పిల్లలు రాసిన అంశాలు (నోటు పుస్తకాలు), 3. ప్రాజెక్టు పనులు, 4. లఘు పరీక్ష వంటి అంశాల ఆధారంగా నమోదు చేయాలి.
- పాఠ్యపుస్తకాలలోని పాఠాలు, అభ్యాసాలు ఇందుకనుగుణంగా ఉన్నవి. ఉన్ముఖీకరణ చిత్రం గురించి, పాఠ్యాంశ చిత్రం గురించి ప్రశ్నలు అడుగడం, పాఠ్యబోధన సమయంలో మరియు వినడం – మాట్లాడడం అభ్యాసాలు మొదలగు వాటి గురించి మాట్లాడించేటప్పుడు పిల్లలు పాల్గొన్న తీరును పరిశీలించి "పిల్లల భాగస్వామ్యం ప్రతిస్పందనలు" అంశానికి 10 మార్కులు కేటాయించాలి.
- పిల్లలు రాసిన అంశాలకు 10 మార్కులు కేటాయించడానికి, పిల్లల పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను ఆధారంగా తీసుకోవాలి. పిల్లలు పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు సొంతంగా రాస్తేనే మార్కులు కేటాయించాలి. గైడ్లు, స్టడీ మెటీరియల్ వంటివి చూసి రాస్తే మార్కులు కేటాయించకూడదు.
- పాఠాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనులను (10 మార్కుల కోసం) పిల్లలతో చేయించి, వాటి ఆధారంగా మార్కులు కేటాయించాలి. ఉపాధ్యాయుడు ఒక పాఠం పూర్తయిన తర్వాత లేదా తాను కోరుకున్నప్పుడు 20 మార్కులకు లఘు పరీక్షను నల్లబల్లపై ప్రశ్నలు రాసి నిర్వహించాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం ఉపాధ్యాయులు సొంతంగా ప్రశ్న పత్రాలను 40 మార్కులకు రూపొందించుకొని నిర్వహించాలి. మిగతా 10 మార్కులను వినడం – మాట్లాడడం, ధారాళంగా చదువడాన్ని పరిశీలించి కేటాయించాలి.
- సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. పాఠం ఆధారంగా సామర్థ్యాలు సాధించడం కాబట్టి, యాంత్రికంగా పాఠాలు పూర్తి చేయడం కన్నా సామర్థ్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం
వందేమాతరం
సుజలాం సుఫలాం
మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం
వందేమాతరం
శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం

## జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్యవిధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధితరంగ !
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళ దాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !!

## ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహు విధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వ కారణం.
దీనికి అర్హత సాధించడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరినీ గౌరవిస్తాను.
ప్రతి వారితోనూ మర్యాదగా నడుచుకుంటాను.
జంతువుల పట్ల దయతో ఉంటాను.
నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవా నిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019–20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పిల్లలూ! కింది అంశాలు చదువండి. ఆ సూచనల ప్రకారం చేయండి.

- ప్రతి పాఠంలో ముందుగా ఒక బొమ్మ ఉంటుంది. ఆ బొమ్మను చూడాలి. దానికింద ఉన్న ప్రశ్నలకు జవాబులను ఆలోచించి చెప్పాలి.
- "పిల్లలూ! ఇట్లా చేయండి" అనే గడిలోని సూచనలు చదువాలి. వాటి ప్రకారం చేయాలి.
- పాఠం చదువడానికి ముందు పాఠంలోని బొమ్మలు చూడాలి. వాటి ఆధారంగా పాఠంలోని విషయాన్ని ఊహించాలి. బొమ్మ ఆధారంగా సంభాషణలు చెప్పాలి.
- ప్రతిరోజు పాఠాన్ని బిగ్గరగా చదువాలి. మీ ఉపాధ్యాయుడు చదివేటప్పుడు జాగ్రత్తగా వినాలి. మీకు తెలువని పదాలు / చదువలేకపోయిన పదాలు మీ ఉపాధ్యాయుడు ఎట్లా పలుకుతున్నాడో జాగ్రత్తగా వినాలి.
- పాఠాన్ని చదివి అర్థంకాని పదాల కింద గీత గీయాలి. వాటి అర్థాలను పుస్తకం చివర "పదాలు – అర్థాలు" పట్టికలో చూసి తెలుసుకోవాలి. ఒకవేళ పట్టికలో పదాలు లేకుంటే మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి.
- మీ ఉపాధ్యాయుడు పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినాలి. మీకు తెలువని పదాల గురించి, విషయం గురించి తప్పకుండా అడిగి తెలుసుకోవాలి.
- పాఠం తరువాత ఇచ్చిన "ఇవి చేయండి" లోని అభ్యాసాలు మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి. ఆ తరువాత మీరే సొంతంగా రాయాలి.
- అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గైడ్‌లలో గాని ఇతరుల నోటు పుస్తకాలలో గాని చూసి రాయకూడదు. ఎందుకంటే దానివల్ల మీకు సొంతంగా రాయడం రాదు.
- అభ్యాసాలలోని ప్రాజెక్టు పని ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి. మీరు రాసిన జవాబులను, చేసిన ప్రాజెక్టు పనులను తరగతి గదిలో చదివి వినిపించాలి.
- సృజనాత్మకతలో ఇచ్చిన అభ్యాసాలను మీరు మీ మిత్రులతో కలిసి జట్లలో చేయాలి. ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి. ఆ తరువాత మీరు జట్లలో రాసిన వాటిని చదివి వినిపించాలి. మీ ఉపాధ్యాయుడు ఇచ్చిన సూచనల ప్రకారం సరిచేసుకోవాలి. సరిచేసుకొన్న తరువాతనే నోటు పుస్తకాలలో రాయాలి.
- పాఠంలో చివర "నేనివి చేయగలనా?" అనే పట్టిక ఉన్నది. ఈ పట్టికలోని ఒక్కొక్క వాక్యాన్ని చదువాలి. చేయగలిగితే ఔనని, చేయలేకపోతే కాదని గుర్తించాలి. మీరు చేయలేని వాటిని గుర్తించి మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి మళ్లీ అభ్యాసం చేయాలి.
- పుస్తకంలో "చదువు – ఆనందించు" పేరుతో మీకోసం కథలు, గేయాలు ఉన్నవి. వీటిని మీరే సొంతంగా చదువాలి.
- పుస్తకంలో పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు ఉన్న పేజీని చదువాలి. ఏడాది చివరకు మీరు అవన్నీ చేయగలగాలి.
- మీ బడిలో ఉన్న కథల పుస్తకాలు, పాటల పుస్తకాలు కూడా చదువాలి. వాటి గురించి చెప్పగలగాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** విశ్రాంత ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
**ఆచార్య ఎన్. గోపి,** విశ్రాంత ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్.

## విద్యావేత్తలు, విషయ నిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, హైదరాబాద్.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్ జిల్లా.
**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేట, మెదక్ జిల్లా.
**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.
**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ జిల్లా.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. మహిళా కళాశాల, హైదరాబాద్.
**వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.
**దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
**నన్నూరు ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.
**కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**ఎమ్.దీపిక, ఉపన్యాసకురాలు,** విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**కె. రాజేందర్ రెడ్డి,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**తల్లావజ్జల మహేశ్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా, విద్యా శిక్షణ సంస్థ నిజామాబాద్ జిల్లా.

## క్షేత్ర స్థాయి

**పల్లెర్ల రామమోహన రావు,** ఎస్. ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.
**వి. చెన్నయ్య,** ఎస్.ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.
**వొజ్ఝల శరత్‌బాబు,** తె.పం., ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.
**అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.
**కందాడై రంగరాజు,** ఎస్.ఎ. తె.పం., జి.ప.ఉ.పా. రంగాపురం, రంగారెడ్డి జిల్లా.
**ఎల్. మృత్యుంజయ ప్రసాద్,** తె.పం., ప్ర.ఉ.పా., హిమాయత్‌నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట. హైదరాబాద్.
**పల్లి మాధవి,** తె.పం., భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లీహిల్స్, హైదరాబాద్.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా. తిరుమలగిరి, హైదరాబాద్.

**కోంద్రు ఉదయ్ కుమార్,** ఉపాధ్యాయుడు,
ప్ర.ప్రా.పా. సబ్జీమండి-2, ఆసిఫ్‌నగర్-1, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
ప్రా.ఉ.పా. లక్ష్మీపురం, ముదిగొండ, ఖమ్మం.

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., గిమ్మ, జైనథ్, ఆదిలాబాద్.

**వేముగంటి మురళీకృష్ణమాచారి,** తెలుగు పండితుడు,
జి.ప.ఉ.పా. కొల్లూరు, మెదక్.

**వొజ్జల శరత్‌బాబు,** తెలుగు పండితుడు,
ప్ర.ఉ.పా. సీతాఫల్‌మండి, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** తెలుగు పండితులు,
జి.ప.ఉ.పా. చెన్నూరు, ఆదిలాబాద్.

**ఆరుట్ల శ్రీదేవి,** తెలుగు పండితులు,
జి.ప.ఉ.పా. గాదేపల్లి, నందిపేట, నిజామాబాద్.

**గొర్రె రామస్వామి,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. ఇటుకాలపల్లి, నర్సంపేట, వరంగల్.

**డి. శాంతకుమారి,** తెలుగు పండితులు,
డైట్, మెదక్

**డా॥ పోరెడ్డి రంగయ్య,** తెలుగు పండితుడు,
జి.ప.ఉ.పా. రాయగిరి, నల్లగొండ.

**ఊరడిగాళ్ళ బుగ్గమ్మ,** తెలుగు పండితులు,
మం.ప.ప్రా.ఉ.పా. భీమారం, ఫరూఖ్‌నగర్,
మహబూబ్‌నగర్.

**కళాశికం ఉపేందర్ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. పీర్యా తండా, తుర్కపల్లి, నల్లగొండ.

**కోట వెంకటేశ్వర్లు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. తిరుమలాయపల్లి, రాయపర్తి, వరంగల్.

**బెజ్జారపు వినోద్‌కుమార్,** ఎస్.ఏ.,
జి.ప.ఉ.పా. గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్.

**పల్లి మాధవి,** తెలుగు పండితులు,
భా.వి.భ. ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**డా॥ బందారు సుజాతాశేఖర్,** ఎస్.ఏ.,
జి.ప.ఉ.పా. గొజ్జ, నారాయణపురం, నల్లగొండ.

**ఎల్. ఎమ్. ప్రసాద్,** తెలుగు పండితుడు,
ప్ర.ఉ.పా. సి.పి.ఎల్. అంబర్‌పేట, హైదరాబాద్.

**డా॥ బి.వి.ఎన్. స్వామి,** ఎస్.ఏ.,
డైట్, కరీంనగర్.

**గంట్యాల ప్రసాద్,** ఉపాధ్యాయుడు
ప్రా.ఉ.పా. అనంతగిరి, నవీపేట, నిజామాబాద్.

**ఏ.వి. రమణాచారి,** ఉపాధ్యాయుడు,
ప్రా.ఉ.పా. గంగరమంద, మాక్లోర్, నిజామాబాద్.

**డి. దుర్గాబాయి,** ఉపాధ్యాయిని,
ప్రా.పా. డి.నాగారం, చౌటుప్పల్, నల్లగొండ.

**ఎస్ సుమిత్రాదేవి,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా. సఫాయిబస్తి, కొత్తగూడెం, ఖమ్మం.

**నందిగామ కిషోర్,** తెలుగు పండితుడు,
జి.ప.ఉ.పా., ఇప్పటూరు, నవాబు పేట,
మహబూబ్‌నగర్.

చిత్రాలు : **ఉత్తమ్**

డి.టి.పి., లే ఔట్ & డిజైనింగ్ :

**స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్.**



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. వినడం - ఆలోచించి మాట్లాడడం

- గేయాలను రాగంతో పాడాలి. అభినయం చేయాలి.
- గేయాలు, కథలు, సంఘటనలు, పద్యాలు మొదలయినవి విని అర్థంచేసుకోవాలి.. సొంతమాటల్లో చెప్పగలగాలి.
- తెలిసిన, విన్న, చూసిన అంశాల గురించి సొంతమాటల్లో అర్థమయ్యేలా క్రమపద్ధతిలో చెప్పగలగాలి.
- వ్యక్తులగురించి, పాఠాలలోని పాత్రల గురించి తమ అభిప్రాయాలను చెప్పగలగాలి.
- వివిధ సన్నివేశాల్లో సందర్భోచితంగ సరైన భాష ఉపయోగించాలి.

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం

- గేయాలు, కథలు, సంభాషణలు, పద్యాలు మొదలైనవాటిని ధారాళంగా చదువాలి. చదివిన అంశాల గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ... వంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలగాలి. రాయగలగాలి.
- చదివిన అంశాలలోని ప్రాసపదాలు, జంటపదాలు, వ్యతిరేకార్థ పదాలు మొదలైన వాటిని గుర్తించాలి.
- చదివిన అంశాలలోని పదాల అర్థాలను సందర్భాన్ని బట్టి గ్రహించాలి.
- చదివిన అంశం గురించి అర్థంచేసుకోవాలి. సొంతమాటల్లో చెప్పాలి, రాయాలి.
- వివిధ రూపాల్లో ఉన్న బాలసాహిత్యాన్ని ధారాళంగా చదువగలగాలి. అర్థంచేసుకొని చెప్పాలి.
- పాఠ్యపుస్తకం చివరలో ఉన్న పదపట్టికను ఉపయోగించి అర్థాలను గ్రహించగలగాలి.

## III. ఆలోచించి సొంతమాటల్లో రాయడం

- తెలిసిన, విన్న, చూసిన విషయాలు, కథలు, తన అనుభవాలు, ఇష్టాయిష్టాలు మొదలైన వాటిని గురించి సొంతమాటల్లో ఐదు, ఆరు వాక్యాలు లేదా పేరా రాయాలి.
- తప్పులేకుండ, విరామచిహ్నాలు ఉపయోగించి క్రమపద్ధతిలో రాయాలి. రాసేటప్పుడు సంపూర్ణ వాక్యాలతో సరైన పదాలు ఉపయోగించి అర్థవంతంగా రాయాలి.

## IV. పదజాలం

- పదజాలాన్ని సందర్భోచితంగా ఉపయోగించాలి. సొంత వాక్యాలు రాయగలగాలి.
- పదాలకు వ్యతిరేక పదాలు, వచనాలు మార్చి వాటితో వాక్యాలు రాయగలగాలి.
- ఇచ్చిన పదాలకు సంబంధించిన అర్థాలు రాయగలగాలి, వాటిని ఉపయోగించగలగాలి.
- బహువచన రూపాలు ఎట్ల ఏర్పడుతాయో చెప్పగలగాలి. వచనాలకు అనుగుణంగా వాక్యాలు రాయాలి.

## V. సృజనాత్మకత / ప్రశంస

- సూచనల ఆధారంగా బొమ్మలు గీసి రంగులు వేయాలి.
- కథలు, గేయాలు పొడిగించాలి. సంభాషణలు, కథలు రాయడం, వర్ణించి రాయడం, ఊహించి రాయడం, ఆత్మకథ రాయడం వంటివి చేయగలగాలి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం

- పదాలలోని అచ్చులు, హల్లులు, హ్రస్వ, దీర్ఘాక్షరాలు, అల్పప్రాణ, మహాప్రాణ, ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలను స్పష్టంగా పలకడంలో తేడాను గుర్తించాలి. ఉదాహరణలు చెప్పాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# విషయ సూచిక



| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | నెల | పుట |
|---|---|---|---|---|---|
| 1-10 | సంసిద్ధత పాఠాలు | పునశ్చరణ | చిత్రాలు | మార్చి | 2-22 |
| 1. | వానదేవుడా! | పర్యావరణం | గేయం | ఏప్రిల్ | 23 |
| 2. | బాల భీముడు | ఇతిహాసం | కథ | జూన్ | 33 |
| 3. | అమ్మ | సంస్కృతి / విలువలు | గేయం | జూలై | 41 |
| ❋ | దయ | భూతదయ | కథ | ఆగస్టు | 48 |
| 4. | మన పండుగలు | సంస్కృతి | సంభాషణ | సెప్టెంబర్ | 49 |
| 5. | కాకుల లెక్క | హాస్యం | కథ | అక్టోబర్ | 59 |
| 6. | లేగదూడ | భూతదయ | గేయం | అక్టోబర్ | 66 |
| 7. | నీటి అందాలు | దర్శనీయ స్థలాలు | వ్యాసం | నవంబర్ | 73 |
| 8. | మతిమరుపు ఈగ | హాస్యం | కథ | నవంబర్ | 81 |
| 9. | ఏమేమి చూడాలి? | ప్రకృతి పరిశీలన | గేయం | డిసెంబర్ | 88 |
| 10. | వేమన శతకం | విలువలు | పద్యాలు | డిసెంబర్ | 93 |
| 11. | తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు | సంస్కృతి | వ్యాసం | జనవరి | 101 |
| 12. | తోటతల్లి | పర్యావరణం | గేయం | జనవరి | 108 |
| ❋ | పక్షులు | పర్యావరణం | గేయం | జనవరి | 114 |
| 13. | మహాత్ముడు | స్ఫూర్తి | వ్యాసం | ఫిబ్రవరి | 115 |
| ❋ | ఆట బతుకు | పిల్లల ఆసక్తులు / నైపుణ్యాలు | గేయం | ఫిబ్రవరి | 122 |
| 14. | చెట్టు కోరిక (కాల్పనికత) | సృజనాత్మకత | కథ | ఫిబ్రవరి | 123 |
| ❋ | కొబ్బరి బొండం | హాస్యం | చిత్రకథ | ఫిబ్రవరి | 131 |
| | పదాలు - అర్థాలు | | | | 132 |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం
I

# ఇల్లు

వర్ణమాల
పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఏమేం వస్తువులు కనిపిస్తున్నాయి? ఎవరెవరు ఉన్నారు?
2. కుటుంబంలో కనిపిస్తున్న వారందరికి పేర్లు పెట్టండి.
3. అమ్మ ఏమేం వడ్డిస్తున్నది? నిన్న నువ్వు ఏమేం తిన్నావు?
4. బొమ్మలో చిలుక్కొయ్యలకు ఏమేం వేలాడుతున్నాయి? వాటి గురించి చెప్పండి?
5. మీ అవ్వ, తాతలతో మీరు ఏమేం ముచ్చట్లు చెప్తూతారు?
6. మీ ఇంట్లో ఏమేం వస్తువులు ఉన్నాయి? ఎవరెవరు ఉంటారో చెప్పండి?


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి. పదాలలోని సరళ అక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

III. వర్ణమాలలో గుర్తించిన అక్షరాలతో మరికొన్ని కొత్త పదాలు రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

IV. కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | మ | న | గ | ద | శ |
| ర | చ | ఒ | ఈ | వ | బ |
| ట | ఆ | త | ఊ | ఓ | డ |
| య | స | ఇ | ఎ | జ | ఉ |
| క | ఏ | ల | ఔ | ప | ఐ |

1. ...................................
2. ...................................
3. ...................................
4. ...................................
5. ...................................
6. ...................................
7. ...................................
8. ...................................
9. ...................................
10. ...................................

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# పొలం



I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. పొలంలో ఏమేం కనిపిస్తున్నాయి?
2. పొలంలో ఉన్నవాళ్లు ఏం చేస్తున్నారు?
3. ఒక వ్యక్తి పొలం దున్నుతున్నాడు కదా! తరువాత ఇంక ఏమేం చేస్తాడు?
4. బొమ్మలో కనిపిస్తున్న చెట్ల పేర్లు చెప్పండి.
5. పంట పొలానికి బోరు పంపులే కాకుండా ఇంకే విధంగా నీళ్ళు వస్తాయి?
6. చెరువుల వల్ల ఏమేం ఉపయోగాలు ఉంటాయి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి. పదాలలోని సరళ అక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

III. వర్ణమాలలో గుర్తించిన అక్షరాలతో మరికొన్ని కొత్త పదాలు రాయండి.

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

IV. కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ట | శ | న | గ | ద | మ | ఎ | క | య |
| ఊ | జ | వ | ఉ | ఈ | ర | ప | హ | ం |
| బ | అ | ఇ | చ | ఆ | ల | స | త | డ |

**రెండక్షరాల పదాలు**

1. ................ 6. ................
2. ................ 7. ................
3. ................ 8. ................
4. ................ 9. ................
5. ................ 10. ................

**మూడక్షరాల పదాలు**

1. ..................................
2. ..................................
3. ..................................
4. ..................................
5. ..................................



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం III

# దేవుని ఊరేగింపు

వర్ణమాల పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఏం కనిపిస్తున్నది?
2. ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?
3. బొమ్మలో ఒక వ్యక్తి డబ్బాలో పైసలు వేస్తున్నాడు కదా!
   ఇట్లా ఎక్కడెక్కడ వేస్తారు? దేనికోసం వేస్తారు?
4. ఇట్లాంటి ఊరేగింపులు ఎప్పుడెప్పుడు జరుపుతారు?
5. భజనలు ఏ ఏ సందర్భాలలో చేస్తారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి. పదాలలోని సరళ అక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

III. వర్ణమాలలో గుర్తించిన అక్షరాలతో మరికొన్ని కొత్త పదాలు రాయండి.

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

_______________ _______________ _______________

IV. కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే సరళ పదాలు, మహాప్రాణాక్షర పదాలు పట్టికలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | శ | హ | వ | మ | న |
| ఇ | ఆ | ఈ | త | ల | ప |
| ం | ఓ | డ | ఖ | బ | ర |
| ఝ | ఫ | ఊ | చ | ఒ | క |
| థ | ఠ | ట | భ | ఐ | స |
| య | ద | గ | జ | ఔ | ష |

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |
| ............ | ................ | .................. |



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం
IV

# బడి తోట

గుణింతాలు
పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.




1. తోటలో ఏయే మొక్కలున్నాయి? వాటి పేర్లు చెప్పండి.
2. చెట్ల వద్ద గల కలుపు మొక్కలు, చెత్త తీసివేయకపోతే ఏమవుతుంది?
3. మొక్కలకు ఎరువులు ఎందుకు వేయాలి? ఎరువులతో జరిగే మేలు ఏమిటి?
4. పూలను ఏయే సందర్భాలలో వాడుతారు? బడి తోటలోని పూలను ఏం చేస్తున్నారు?
5. మీ బడిలో తోట ఉన్నదా? ఏయే మొక్కలు ఉన్నాయి? మీకు తెలిసిన మరికొన్ని పూలు, కూరగాయల మొక్కలపేర్లు చెప్పండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి. పదాలలోని ి, ా, ు, ీ ఉన్న అక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన గుణింతాక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

III. గుర్తించిన గుణింత అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

IV. కింది గళ్లలోని గుణింత అక్షరాలు ఉపయోగించి పదాలు రాయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | మ | ల | గ | చి | అ | న | డ | తా | రి | ర | పా |
| వ | లి | పీ | సీ | టి | జ | త | వీ | చీ | గీ | కి | వా |

| ి పదాలు | ా పదాలు | ు పదాలు | ీ పదాలు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం
V

# ఇంటి నిర్మాణం

గుణింతాలు పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఏమేం కనిపిస్తున్నాయి?
2. ఎవరెవరున్నారు? ఏమేం చేస్తున్నారు?
3. ఇల్లు కట్టడానికి ఏయే వస్తువులు కావాలి?
4. ఇల్లు కట్టడంలో ఏయే పనివారు అవసరమవుతారు?
5. ఇల్లు లేకపోతే ఏమవుతుంది?
6. ఏ ఏ రకాల ఇండ్లు చూశారు? వాటి గురించి చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. మీరు చెప్పిన పదాలు రాయండి. పదాలలో ు, ూ, ృ, ె, ే, ై ఉన్న అక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన గుణింతాక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

III. గుర్తించిన గుణింతాక్షరాలతో కొత్త పదాలు రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

IV. కింది గుణింతాక్షరాలను ఉపయోగించి వీలైనన్ని పదాలు పట్టికలో రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సు | మే | ప | దూ | టీ | వు | లి |
| డ | జై | ది | సె | కూ | ల | క |
| షి | పూ | పు | జె | రై | వి | తె |
| ర | తు | నె | మ | కు | లు | కృ |
| గృ | సూ | గ | ను | కె | ట | ం |

| ు పదాలు | ూ పదాలు | ృ పదాలు | ె పదాలు | ే పదాలు | ై పదాలు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

V. పై పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

1. .......................................... 2. ..........................................

3. .......................................... 4. ..........................................

5. .......................................... 6. ..........................................



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం VI

# అడవి

గుణింతాలు పునశ్చరణ

## I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఏయే జంతువులు కనపడుతున్నాయి?
2. ఈ సన్నివేశం ఎక్కడ జరుగుతున్నది? అక్కడ ఏం జరుగుతున్నది?
3. కోతి చేతిలో ఏం కనిపిస్తున్నది? కోతితో జంతువులు ఏం మాట్లాడుతున్నాయో చెప్పండి.

## II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి. వీటిలోని గుణింతాక్షరాలకు "◯" చుట్టండి. "◯" చుట్టిన అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

III. గుర్తించిన అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

IV. కింది పట్టికలోని గుణింత అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కొ | జో | చౌ | అ | పౌ |
| బ | తో | గో | ల | మొ |
| నౌ | జి | నో | డు | రు |
| క | గా | డ | సో | ము |
| పౌ | మ | రి | త | ం |
| ట | డి | ద | చ | లో |

| ొ పదాలు | ో పదాలు | ౌ పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

V. పై పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

1. ......................................................................................

2. ......................................................................................

3. ......................................................................................

4. ......................................................................................

5. ......................................................................................



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం VII

# దుకాణం

ఒత్తులు పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.




1. దుకాణంలో ఏమేం వస్తువులు ఉన్నాయి? పిల్లలు ఏం చేస్తున్నారు?
2. మీరు ఎప్పుడైనా దుకాణానికి వెళ్ళారా? ఎందుకు?
3. మీ ఊర్లోని దుకాణంలో ఏయే వస్తువులు ఉంటాయి?
4. దుకాణంలోని ఏ వస్తువులు నువ్వు కొనుక్కుంటావు? ఎందుకు?
5. దుకాణం నుండి వస్తువులు కొనితేవడానికి మీఇంట్లో ఎవరు వెళతారు?

SCERT TELANGANA





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి.

_______________ _______________ _______________
_______________ _______________ _______________
_______________ _______________ _______________
_______________ _______________ _______________

III. పై పదాలు కింది విధంగా పట్టికలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ్క | | ్జ | | ్త | |
| ్గ | | ్ట | | ్ప | |
| ్చ | | ్డ | | ్బ | |

IV. పై ఒత్తులు వచ్చే విధంగా కొత్త పదాలు రాయండి.

_______________ _______________ _______________
_______________ _______________ _______________
_______________ _______________ _______________
_______________ _______________ _______________

V. పై పదాలలో ఏవైనా రెండు పదాలు వచ్చే విధంగా వాక్యాలు రాయండి.

_______________________________________________
_______________________________________________
_______________________________________________
_______________________________________



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం VIII

# అంగడి

ఒత్తులు పునశ్చరణ

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. మనం అంగడికి ఎందుకు పోతాం?
2. అంగట్లో ఏమేం దొరుకుతాయి?
3. అంగట్లో అమ్ముతున్న బొమ్మల పేర్లు చెప్పండి? అందులో నీకు ఏ బొమ్మ బాగా నచ్చింది? ఎందుకు?
4. నీకు ఏ పండ్లంటే బాగా ఇష్టం?
5. బొమ్మలో పిల్లలు ఏం కొనుక్కుంటున్నారు? మీరైతే ఏం కొనుక్కుంటారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. బొమ్మ ఆధారంగా పదాలు రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

III. పై పదాలు కింది విధంగా పట్టికలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ్క | ______ | ్ట | ______ | ్ల | ______ |
| ్వ | ______ | ్ర | ______ | ్చ | ______ |
| ్త | ______ | ్న | ______ | ్మ | ______ |

IV. పై ఒత్తులు వచ్చే విధంగా కొత్త పదాలు రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

V. పై పదాలలో రెండేసి పదాలు ఉపయోగిస్తూ వాక్యాలు రాయండి.

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం IX

# చలికాలం

వాక్య నిర్మాణం

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. బొమ్మలోని వాళ్ళు ఏం చేస్తున్నారు?
3. చలికాలంలో చలి నుండి రక్షణ పొందుటకు ఏమేం చేస్తామో చెప్పండి?
4. చలికాలంలో పశువులకు చలిపెట్టకుండా ఏం చేస్తారు?
5. చలికాలంలో చలినుండి రక్షణ పొందుటకు ఏం చేస్తారో చెప్పారు కదా!

   మరి ఎండకాలంలో వేడి, వానకాలంలో వర్షం నుండి రక్షించుకొనుటకు ఏం చేస్తారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. మీరు చెప్పిన పదాలు రాయండి.

III. పై పదాలలో రెండేసి పదాలు వాడుతూ సొంత వాక్యాలు రాయండి.

IV. చలిమంట ముందర ఉన్న బాలుడికి పక్కన నిలబడ్డ తండ్రికి మధ్య సంభాషణ రాయండి.

బాలుడు :

తండ్రి :

బాలుడు :

తండ్రి :

బాలుడు :

తండ్రి :

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంసిద్ధత పాఠం
X

# వానకాలం

రాయడం

I. బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. బొమ్మలో ఏమేం కనిపిస్తున్నాయి? ఏం జరుగుతున్నది?
2. పిల్లలందరు వాన నీటిలో ఏం చేస్తున్నారు?
3. మీరు కాగితం పడవలు చేశారా? ఎప్పుడు? ఎందుకు?
4. వాన నీటిని బకెట్లలో ఎందుకు నింపుతున్నారు?
5. కుక్క పిల్ల దగ్గర బాలుడు ఎందుకున్నాడు?
6. కుక్కపిల్లకు పిల్లవాడు ఏం కప్పుతున్నాడు? నువ్వెప్పుడైనా అట్లా చేశావా?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

II. వాన నీటిలో ఆడుతుంటే మీకేమనిపిస్తుందో రాయండి.

III. వానలో బయటకు పోవలసి వస్తే ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

IV. వాన పడుతున్నప్పుడు వాతావరణం ఎట్లా ఉంటుంది?

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బొమ్మను చూసి కథ రాయండి.







Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 1. వానదేవుడా...

**బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**

* పై బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి?
* పిల్లలు ఏం చేస్తున్నారు?
* వానలో మీరు ఏమేమి ఆటలు ఆడుతారు?


**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



వానల్లు కురువాలె వానదేవుడా!
వరిచేలు పండాలె వానదేవుడా!!
నల్లాని మేఘాలు వానదేవుడా!
సల్లంగ కురువాలె వానదేవుడా!!
తూరుపు దిక్కున వానదేవుడా!
తుళ్ళితుళ్ళి కురువాలె వానదేవుడా!!
చాటంత మబ్బుపట్టి వానదేవుడా!

వర్షంగా మారాలె వానదేవుడా!!
చుక్కచుక్క నీరు చేరి వానదేవుడా!
మాకు ఆసరవ్వాలె వానదేవుడా!!
మావూరి కుంటల్లు వానదేవుడా!
మత్తడై దుంకాలె వానదేవుడా!!
చెరువులన్ని నిండాలె వానదేవుడా!
అలుగులై పారాలె వానదేవుడా!!


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పెద్దలంతా కలిసి వానదేవుడా!
కాలువలు తవ్వాలె వానదేవుడా!!
బీడు భూములన్నీ వానదేవుడా!
బిరాన తడ్వాలె వానదేవుడా!!





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పడావు భూములన్ని వానదేవుడా!
పంట చేలవ్వాలి వానదేవుడా!!
పన్నెండు పరగణాల వానదేవుడా!
చేలన్ని తడవాలె వానదేవుడా!!
మూన్నాళ్ళు యెదగాలి వానదేవుడా!
యెన్నుల్లు వేయాలె వానదేవుడా!!
పన్నెండు ధాన్యాలు వానదేవుడా!
పంట చేల్లో పండాలె వానదేవుడా!!
గుమ్ముల్లు నిండాలె వానదేవుడా!
భాగ్యాలు కలుగాలె వానదేవుడా!!

పేదసాద బతుకాలె వానదేవుడా!
గొడ్డుగోద బతుకాలె వానదేవుడా!!
కూలినాలి దొరుకాలె వానదేవుడా!
వెతలన్ని తీరాలె వానదేవుడా!!
వలసబోయినోళ్ళంత వానదేవుడా!
ఊళ్ళకు రావాలె వానదేవుడా!!
బతుకులన్ని మారాలె వానదేవుడా!
సౌభాగ్యమందాలి వానదేవుడా!!



SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి



## I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) "వానల్లు కురువాలె వానదేవుడా!" పాటకు అభినయం చేయండి.

(ఆ) వాన పడుతుంటే మీరు ఏం చేస్తారు? ఏం చేయాలనిపిస్తుంది?



## II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) గేయంలోని ప్రాస పదాలు రాయండి.

ఉదా:- కురువాలె     నిండాలె

| | | | |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

(ఆ) పాఠం చదవండి. ఒత్తు పదాల కింద గీతలు గీయండి.

(ఇ) గేయం ఆధారంగా కింది పదాలను జతపరచి రాయండి.

ఉదా: నల్లాని మేఘాలు

| | | |
|---|---|---|
| నల్లాని | పరగణాలు | ________ |
| చుక్కచుక్క | మేఘాలు | ________ |
| చాటంత | నిండాలె | ________ |
| పేదసాద | మబ్బుపట్టి | ________ |
| పన్నెండు | నీరుచేరి | ________ |
| గుమ్ముల్లు | బతుకాలె | ________ |



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) వానలు ఎందుకు కురవాలి?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

(ఆ) "చెరువులన్ని నిండాలె వానదేవుడా"? అన్నారు కదా! చెరువులు నిండితే ఏమైతది?


________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం

(అ) కింది వర్ణమాల చూడండి. దీంట్లోని అక్షరాలు పాఠంలో ఎక్కడ ఉన్నవో చూసి వాటికి '◯' చుట్టండి.?

### వర్ణమాల

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష

స హ ళ క్ష ఱ



(ఆ) వర్ణమాలలోని అక్షరాలతో ఏర్పడే పదాలు కింది పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఇ) కింది పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

ఉదా: ఊర్లో రైతులు వ్యవసాయం చేస్తారు.




1. ____________________
2. ____________________
3. ____________________
4. ____________________
5. ____________________
6. ____________________
7. ____________________



## V. సృజనాత్మకత

**కింది గేయాన్ని పొడిగించండి.**

మబ్బులు పట్టాలె తుమ్మెదా!
వానలు కురువాలె తుమ్మెదా!
మొక్కలు నాటుదాం తుమ్మెదా!

____________________
____________________
____________________
____________________
____________________
____________________
____________________





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) "అమల మంచి బాలిక" ....... ఇది ఒక వాక్యం.**

"అమల" – ఇది ఒక పదం.

దీంట్లో అ మ ల అక్షరాలు ఉన్నవి.

వాక్యం కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడుతాయి. మనం పలికే ధ్వనులకు గుర్తులను ఏర్పరుచుకున్నాం. ఈ గుర్తులనే అక్షరాలు అంటాం. ఆ అక్షరాలన్నిటిని కలిపి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను 'అచ్చులు' అంటారు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలు అంటారు.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

'క' నుండి 'అ' వరకు గల అక్షరాలను 'హల్లులు' అంటారు.

**(ఆ) కింది పదాలు చదువండి. అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరు చేసి కింది పట్టికలో రాయండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఒక | అర | గద | ఆట | జడ | కల | ఇల |
| ఉడుత | రమ | ఈగ | ఐదు | ఊడ | ఏనుగు | ఉలవ |
| లత | జయ | తల | ఓడ | ఇందిర | వల | నగ |
| ఔషధం | ఎలుక | గదువ | ఇగురు | బండ | చలి | తవ్వ |

| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రాజెక్టు పని




ఒకటి లేదా రెండు వానపాటలు సేకరించండి. వాటిని రాయండి. పాడి వినిపించండి.

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని రాగంతో పాడగలను. అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2. | గేయం ఆధారంగా ప్రాస పదాలు, ఒత్తు పదాలను గుర్తించి రాయగలను. | ఔను / కాదు |
| 3. | "వానదేవుడా!" గేయం సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయాన్ని పాడిగించగలను. | ఔను / కాదు |



### సూక్తి

పగలనక, రేయనక శ్రమించి పసిడి పంటలు పండించే రైతన్నలు సుఖపడితేనే దేశం మొత్తం సుఖంగా ఉన్నట్లు.

– సర్దార్ వల్లభాయ్ పటేల్



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 2. బాల భీముడు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* పై బొమ్మలో ఏమేమి కన్పిస్తున్నాయి?
* బొమ్మలోని సంఘటన ఎక్కడ జరుగుతున్నది? పిల్లలు ఏం చేస్తున్నారు?
* ఈ బొమ్మను చూసి, నాలుగు వాక్యాలు చెప్పండి.

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఒకరోజు కుంతీదేవి తన కొడుకును భుజం మీద ఎత్తుకొని పూల తోటకు పోయింది. నడుస్తుంటే కాలుకు రాయి తగిలింది. ఆమె అడుగు తడబడింది. చేతులు పట్టు తప్పి పిల్లగాడు పెద్ద బండ మీద పడ్డాడు. "అయ్యో! .... నా చిట్టి తండ్రికేమయిందో!" అని కుంతీదేవి ఆగమాగమైంది. వెంటనే బాధపడుకుంటూ బాలుడ్ని ఎత్తుకున్నది. ఆశ్చర్యం!.. బాలునికి ఏం కాలేదు. కానీ ఆ బాలుడు పడ్డ పెద్ద బండ పగిలి ముక్కలైంది. బాలుడు హాయిగా నవ్వుతున్నాడు. అది చూసి అందరు ఆశ్చర్యపోయారు. ఆ బాలుడిని తల్లి కుంతీదేవి ఎంతో ఇష్టంగా ముద్దాడింది. ఆ బాలుడే బాలభీముడు.

బండను పగలగొట్టిన ఈ బాలుడు "సామాన్యుడు కాదమ్మా!" అని చుట్టుపక్కల వాళ్ళు ముక్కు మీద వేలు వేసుకున్నారు. పెద్దవాడయ్యాక కొండల్ని పిండి చేసే గొప్పోడవుతాడని పొగిడారు. తండ్రి పాండురాజుకు ఈ విషయం తెలిసింది. బాలభీముడి బలాన్ని చూసి మురిసిపోయాడు. పాండురాజు ఐదుగురు కొడుకుల్లో భీముడు రెండోవాడు. భీముని అన్న ధర్మరాజు. అర్జునుడు, నకులుడు, సహదేవుడు తమ్ముండ్లు. ఈ ఐదుగురిని పంచ పాండవులంటారు. పాండురాజు అన్న ధృతరాష్ట్రుడు. ఆయన హస్తినాపురానికి రాజు. ధృతరాష్ట్రునికి నూరుగురు కొడుకులు. వారిని కౌరవులు అంటారు. కౌరవులలో పెద్దవాడు దుర్యోధనుడు.






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చిన్నప్పుడు పాండవులు, కౌరవులు అంతా కలిసి చదువుకున్నారు, ఆడుకున్నారు. ఆటల్లో భీముడు ఎప్పుడూ కౌరవుల్ని ఓడించేవాడు. ఆటల్లో బాగా అలసిపోయి ఆకలి! ఆకలి! అంటూ మాటిమాటికి ఇంటికి పోయేవాడు. ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలు ఏమున్నా భీముడు కడుపునిండా తినేవాడు. తిరిగివచ్చి చదువుకోవడానికి, ఆడుకోవడానికి పోయేవాడు.

ఒకసారి కౌరవులందరు చెట్లెక్కి పండ్లు తెంపుకుంటున్నారు. అదే చెట్టు ఎక్కబోతున్న భీముణ్ణి కౌరవులు అడ్డుకున్నారు. భీమునికి కోపం వచ్చింది. చెట్టు మొదలు పట్టుకొని గట్టిగా ఊపాడు. చెట్టు మీద ఉన్న కౌరవులంతా పండ్లలాగ జలజల కింద రాలిపడ్డారు. వాళ్ళు భీముని బలానికి ఆశ్చర్యపోయారు.






Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కోపంతో భీముని మీద తిరగబడ్డారు. అయినా భీముడు భయపడలేదు. వాళ్లను చితకబాదాడు. ఏమి చేయలేక కౌరవులందరు భీముని పైన ద్వేషం పెంచుకొని, రోషంగా వెళ్ళిపోయారు. ఎట్లాగైనా భీముణ్ణి ఓడించాలని అనుకున్నారు. కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుడు భీమునిపై చాలా కోపం పెంచుకున్నాడు.

ఒకనాడు భీముడు ఒంటరిగా ఉండటాన్ని దుర్యోధనుడు చూశాడు. అతనికి విషాహారం తినిపించాడు. దాంతో భీముడు స్పృహ కోల్పోయాడు. అప్పుడు కౌరవులందరు కలిసి భీముణ్ణి తీగలతో బంధించారు. ఎత్తుకొని పోయి నదిలో పడేయాలనుకున్నారు. కానీ అంత మంది కలిసి కూడా భీముణ్ణి ఎత్తలేక పోయారు. భీముణ్ణి దొర్లించుకుంటు పోయి నదిలో పడేశారు. భీముడు అడుగున ఉన్న పాతాళలోకానికి పోయాడు. అక్కడ ఉన్న విషసర్పాలు భీమునిలో ఉన్న విషాన్ని పీల్చివేసి అతనికి ఎట్లాంటి అపాయం కలుగకుండా చేశాయి. భీముని కట్లు తెంపాయి. కొంతసేపటికి భీమునికి స్పృహ వచ్చింది. అక్కడ ఉన్న నాగరాజు తన బంధువని తెలుసుకున్నాడు. అతని దయ వల్ల వెయ్యి ఏనుగుల బలాన్ని పొంది బయటకు వచ్చాడు.



మరికొన్ని దినాలకు ఒకరోజు గురువు ద్రోణాచార్యుడు కౌరవ, పాండవులకు బలపరీక్ష పెట్టాడు. అందులో దుర్యోధనునికి, భీమునికి మధ్య గదా యుద్ధం జరిగింది. దాంట్లో కూడా భీముడే గెలిచాడు. భీముడు ఈ విషయాన్ని ఆనందంతో తల్లికి చెప్పాడు. అప్పుడు తల్లి "నాయనా! నీ బలాన్ని ఇతరులకు మేలు చేసేందుకు ఉపయోగించు" అని బుద్ధులు చెప్పింది. "సరేనమ్మా, నేను పెద్దయ్యాక నా బలంతో చెడ్డవాళ్ళను శిక్షిస్తా, మంచివాళ్ళను రక్షిస్తా" అన్నాడు భీముడు.

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) కథ ఎవరి గురించి ఉన్నది? కథలో ఏం ఉన్నది?

(ఆ) భీముడికి చాలా బలం ఉన్నది కదా! నీకే భీముడికి ఉన్నంత బలం ఉంటే ఏమేం చేస్తావు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) పాఠం చదువండి. పాఠంలోని ఐదక్షరాల పదాలు గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.

(ఆ) పాఠంలోని బొమ్మను చూడండి. బొమ్మకు సంబంధించిన వాక్యాలు పాఠంలో వెతికి వాటిని రాయండి.

________________________________________

________________________________________

________________________________________



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) బాల భీముని గురించి సొంత మాటల్లో రాయండి.

________________________________________

________________________________________

________________________________________

(ఆ) కౌరవులకు భీముడు అంటే ఎందుకు కోపం?

________________________________________

________________________________________

________________________________________

(ఇ) పాండవులు, కౌరవులలో ఎవరు మంచి వాళ్ళు? ఎందుకు?

________________________________________

________________________________________

________________________________________

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం

**(అ) కింది బొమ్మల పేర్లు రాయండి.**

1.  ______________  ______________

2.  ______________  ______________

3.  ______________  ______________

4.  ______________  ______________

5.  ______________  ______________

పైన బొమ్మల పేర్లు రాశారు కదా! వాటిలో ఒక వస్తువు పేరు తెలిపే పదాన్ని 'ఏకవచనం' అంటారు. ఒకటి కంటే ఎక్కువ వస్తువులు ఉన్న పదాన్ని 'బహువచనం' అంటారు. ఏకవచనం – బహువచనంగా మారినప్పుడు పదంలో ఏం మార్పు జరిగిందో చెప్పండి.

**(ఆ) కొన్ని వంటకాల పేర్లు కింది గళ్ళలో ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

ఉదా: లడ్డు

| | | | | |
|---|---|---|---|---|
| పు | ల | గం | గా | రె |
| లి | డ్డు | బా | దు | షా |
| హో | చ | కి | నా | వా |
| ర | పా | శం | జి | కో |
| బ | జ్జీ | లు | లే | ల |
| అ | రి | సె | బీ | పా |

______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది పదాలు చదువండి.



బలం, పండు

పై పదాలలో మొదటి అక్షరాలు ఏవి? వీటిని ఎట్లా పలుకుతారు? పలికేటప్పుడు పెదవులు కలుస్తున్నాయి కదా! ఇట్లా ఏ ఏ అక్షరాలు పలికేటప్పుడు పెదవులు కలుస్తాయో ఆలోచించండి. వాటితో మొదలయ్యే మరికొన్ని పదాలు రాయండి.

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

ప, ఫ, బ, భ, మ............ వీటిని లేదా వీటి గుణింతాక్షరాలను పలికేటప్పుడు పెదవులు కలుస్తాయి.
ఉదా:- పలక, పాప, పీట, ఫలం, భజన, మామిడి ................



## V. సృజనాత్మకత

బొమ్మ చూడండి. బాలభీముడు, పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి, నవ్వొచ్చే ముచ్చట్లు రాయండి.





## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది వాటిలో లోపించిన అచ్చులను గుర్తించి, రాయండి.

| | | |
|---|---|---|
| 1. ................ గ | 2. ................ వు | 3. ................ దుత |
| 4. ............ రావతం | 5. ................ నుగు | 6. .................. డ |
| 7. ................ టుక | 8. ................ రక | 9. ................ ంబలి |
| 10. ................ తువు | 11. ................షధం | 12. ................ కటి |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) కింది వాటిలో లోపించిన హల్లులను గుర్తించి, రాయండి.**

| | | |
|---|---|---|
| 1. ప.......... క | 2. ఇటు ............... | 3. మా............... |
| 4. ........... లపం | 5. ............... టన | 6. ఓ ............... |
| 7. జ ............... | 8. కడ ................. | 9. చి ........... క |
| 10. మ ......... త | 11. నిచ్చె ............. | 12. కల ........... |

## ప్రాజెక్టు పని



భీముడు పెద్దయ్యాక ఏమేం మంచి పనులు చేశాడో అడిగి తెలుసుకొని రాయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | కథను సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | బొమ్మకు సంబంధించిన వాక్యాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | భీముడి గురించి సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బొమ్మ చూసి సంభాషణ రాయగలను. | ఔను / కాదు |



## సూక్తి

కండబలానికి వివేకం, శీలం తోడ్పడితే జీవితంలో అంతా విజయమే! బలమే జీవనము. బలహీనతే మరణం.

– స్వామి వివేకానంద.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 3. అమ్మ

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి? ఎవరెవరు ఉన్నారు?
* వాళ్ళు ఎక్కడ ఉన్నారు? ఏమి చేస్తున్నారు?
* మీ అమ్మ నీ కోసం ఏమేమి పనులు చేస్తుంది?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



అమ్మ మనకు దైవమురా!
అమ్మ ప్రేమ రూపమురా!
అమ్మవంటి దేవత ఈ
అవనిలోన లేదురా!

తన రక్తము పోసి మనను
కనిపెంచునురా!
తీపికథలు చెప్పిబువ్వ
తినిపించునురా!

అమ్మపిలుపులో ఎంతో
కమ్మదనం ఉందిరా!
అమ్మ పలుకు మాటల్లో
అమృతమే చిందురా!

జోలపాట పాడి
ఉయ్యాల లూపురా!
లాలిపాట పాడి
నిదుర బుచ్చురా!

"బాలగేయాలు - వేముగంటి నరసింహాచార్యులు"


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయం రాగయుక్తంగా పాడండి. గేయంలో ఎవరి గురించి చెప్పారు? ఏం చెప్పారు?

(ఆ) మీ అమ్మ గురించి చెప్పండి?

(ఇ) నువ్వు బువ్వ తిననని మొండికేస్తే అమ్మ ఏం చేసి బువ్వ తినిపిస్తుంది? ఎట్లా బుజ్జగిస్తుంది?

## II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

**(అ) ఈ పదాలు చూడండి.**

* పిలుపు, దైవము.

చివరి అక్షరానికి కొమ్ము ' ు ' ఉన్న పదాలు గేయంలో వెతికి రాయండి.

______ ______ ______

______ ______ ______

______ ______ ______

**(ఆ) గేయం ఆధారంగా సంబంధం ఉన్న పదాలు జతచేసి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | అమ్మ పిలుపు | నిదుర | ఉదా : అమ్మ పిలుపు కమ్మదనము |
| 2. | జోలపాట | అమృతము | ______ |
| 3. | అమ్మ పలుకు | ఉయ్యాల | ______ |
| 4. | లాలిపాట | కమ్మదనము | ______ |

**(ఇ) కింది వాక్యాలు చదువండి. ఔను / కాదు గుర్తించండి.**

1. నాకు మా అమ్మ అంటే చాలా ఇష్టం. ఔను / కాదు
2. నా పనులన్నీ మా అమ్మనే చేస్తుంది. ఔను / కాదు
3. నేను అమ్మ మాట వింటాను. ఔను / కాదు
4. నేను మా అమ్మ మాటకు ఎప్పుడూ ఎదురు చెప్పను. ఔను / కాదు
5. నాకు మా అమ్మ మీద అప్పుడప్పుడు కోపం వస్తుంది. ఔను / కాదు
6. మా అమ్మ అన్నం కలిపి పెడితే ఇష్టంగా తింటాను. ఔను / కాదు
7. మా అమ్మ ఇంట్లో లేకపోతే నాకు ఏడుపొస్తుంది. ఔను / కాదు
8. మా అమ్మను చూడకుండ నేను ఉండలేను. ఔను / కాదు
9. మా అమ్మ నాతో ఆడుకుంటుంది. ఔను / కాదు
10. మా అమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలనుకుంటాను. ఔను / కాదు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) మీ అమ్మ గురించి రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

(ఆ) మీ అమ్మ అంటే మీకు ఎందుకిష్టమో రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________



## IV. పదజాలం

(అ) కింది పదాలు చదువండి. వాటి ఏకవచన రూపాలు పాఠంలో ఉన్నాయి. వాటిని చూసి రాయండి.

1. దేవతలు ____________________
2. పలుకులు ____________________
3. పాటలు ____________________
4. ఉయ్యాలలు ____________________
5. దైవాలు ____________________
6. రూపాలు ____________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) మీ అమ్మ నీకోసం ఏమేం పనులు చేస్తుంది? అమ్మ కోసం నీవు ఏమేం పనులు చేస్తావు?

| అమ్మ నాకోసం చేసే పనులు | నేను అమ్మ కోసం చేసే పనులు |
|---|---|
| | |
| | |
| | |
| | |

(ఇ) గేయంలో అమ్మ కథ చెప్పి బువ్వ తినిపించింది కదా! కథలు చెప్పే వారిని 'కథకుడు' అంటారు. ఇట్లా ఎవరిని ఏమంటారో రాయండి.

1. చిత్రాలు గీసే వారిని ______________________
2. నాట్యం చేసే వారిని ______________________
3. పాటలు పాడే వారిని ______________________
4. పుస్తకాలు చదివే వారిని ______________________
5. ఆటలు ఆడే వారిని ______________________
6. రచనలు చేసే వారిని ______________________



## V. సృజనాత్మకత

కింది పదాల ఆధారంగా గేయాన్ని పొడిగించండి.

అమ్మ ప్రేమ చల్లన
అమ్మ మాట తియ్యన
...................... వెచ్చన
...................... కమ్మన
...................... మెల్లన
...................... మెత్తన
...................... దీవెన
...................... చక్కన.




SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పదాలు చదువండి.

| | |
|---|---|
| క | ఖ |
| గ | ఘ |
| చ | ఛ |
| జ | ఝ |
| ట | ఠ |
| డ | ఢ |
| త | థ |
| ద | ధ |
| ప | ఫ |
| బ | భ |

| | | |
|---|---|---|
| కలం | - | శంఖం |
| గంట | - | ఘంటం |
| చలం | - | పింఛం |
| జలం | - | ఝషం |
| కటకం | - | కంఠం |
| డమరు | - | ఢంకా |
| తబల | - | కథ |
| దయ | - | ధర |
| పలక | - | ఫలం |
| బండ | - | భజన |




(ఆ) పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడా చెప్పండి.

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఇ) 1వ పాఠం, 2వ పాఠం చదువండి. మహా ప్రాణాక్షరాలు ఉన్న పదాలు గుర్తించి, రాయండి.**

| 1వ పాఠం | 2వ పాఠం |
|---|---|
| | |
| | |
| | |
| | |

## ప్రాజెక్టు పని



అమ్మ గొప్పతనాన్ని తెలిపే పాట / పద్యం / కథలు తెలుసుకొని రాయండి. చదివి వినిపించండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?



1. గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. ఔను / కాదు
2. గేయంలో ‘ ం’ ఉన్న పదాలు, సంబంధం ఉన్న పదాలను గుర్తించగలను. ఔను / కాదు
3. అమ్మ గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. అమ్మ గురించి గేయం పొడిగించగలను. ఔను / కాదు



### సూక్తి

ఏ ఋణమైనా తీర్చుకోవచ్చు కానీ అమ్మ ఋణాన్ని తీర్చుకోలేం. అమ్మను మించిన దైవం లేదు.

– మహాత్మ జోతీరావ్ పూలే.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




## చదువు ఆనందించు

# దయ



పూర్వం కపిలవస్తు నగరాన్ని శుద్ధోదనుడు అనే రాజు పరిపాలించేవాడు. అతని కొడుకు గౌతముడు. అతనికి సిద్ధార్థుడు అనే పేరు కూడ ఉన్నది. గౌతముడు చిన్నతనం నుండి పెద్దల మీద గౌరవం, భూతదయ వంటి సుగుణాలతో పెరిగాడు. దేవదత్తుడు అతని చిన్ననాటి మిత్రుడు.


ఒకనాడు వాళ్ళిద్దరు నదీ తీరానికి పోయారు. అక్కడ ఆకాశంలో హాయిగా ఎగిరే హంసలను దేవదత్తుడు చూశాడు. వాటిని వేటాడాలని బాణంతో కొట్టాడు. ఆ బాణం ఒక హంసకు తగిలి గిలగిల కొట్టుకుంటూ గౌతముని ముందుపడ్డది. గౌతముడు జాలితో, కింద పడ్డ హంసను ఒడిలోకి తీసుకొని నెమ్మదిగా బాణం తీశాడు. దాని శరీరాన్ని నిమురుతూ దానికి ఊరట కలిగించాడు.



అప్పుడు దేవదత్తుడు అక్కడికి వచ్చి, "నేను హంసను కొట్టాను కాబట్టి అది నాదే!" అన్నాడు. "మిత్రమా! ఆకాశంలో హాయిగా ఎగిరే హంసను ఎందుకు హింసించావు? జీవహింస పాపం కదా!" అంటూ హంసను ఇవ్వడానికి గౌతముడు ఇష్టపడలేదు. దాంతో వాళ్ళ కొట్లాట రాజుగారి దగ్గరికి పోయింది.

ఇద్దరూ రాజాస్థానంలో న్యాయాధికారికి విన్నవించారు. దేవదత్తుని బాణం వల్ల హంస చచ్చిపోతే అది అతనిది అయ్యేది. కాని భూతదయతో గౌతముడు దాని ప్రాణాన్ని కాపాడినందు వల్ల అది గౌతమునిదే అవుతుందని న్యాయాధికారి తీర్పు చెప్పాడు. ఈ తీర్పుతో దేవదత్తుడు సంతోషపడలేదు. వెంటనే న్యాయాధికారి ఒక పీటను తెప్పించి దానిమీద హంసను ఉంచమన్నాడు. గౌతముణ్ణి, దేవదత్తుణ్ణి విడివిడిగా హంసను పిలువమన్నాడు. అది ఎవరి దగ్గరకు పోతే అది వారిది అవుతుందని చెప్పాడు. మొదట దేవదత్తుడు హంసను పిలిచాడు.

అతని కోపపు చూపుకు, కఠినమైన పిలుపుకు హంస రాలేదు. గౌతముడు ఆప్యాయంగా హంసను పిలువగానే ఆ హంస అతని ప్రేమపూర్వకమైన పలుకులకు ఎగిరి వచ్చి, చేతిపైన వాలింది. గౌతముని అహింసా పద్ధతికి సభలోని వారంతా చప్పట్లు కొట్టారు. రాజు, న్యాయాధికారి సంతోషించారు.



**అందువల్ల కాఠిన్యం కంటే ప్రేమ, దయ ఉన్నవాళ్ళకే అందరి మన్నన దొరుకుతుంది.**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 4. మన పండుగలు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మను చూడండి. ఈ బొమ్మ ఏ పండుగను తెలుపుతుంది? ఏం చేస్తున్నారో చెప్పండి.
* మీకు తెలిసిన పండుగల పేర్లు చెప్పండి.
* మీకు ఏ పండుగ అంటే ఇష్టం? ఎందుకు?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**పిల్లలకు దసరా సెలవులు ఇచ్చారు. బడి అంతా కోలాహలంగా ఉన్నది. ఇంతలో కవిత టీచర్ అక్కడికి వచ్చింది.**

పిల్లలు : నమస్కారం టీచర్!

టీచర్ : నమస్కారం పిల్లలూ! రేపటి నుండి దసరా సెలవులు కదా! ఎవరెవరు ఎక్కడెక్కడికి వెళుతున్నారు?

రమణ : సెలవుల్లో నేను మా అమ్మమ్మ వాళ్ల ఊరికి పోతా టీచర్!

దివ్య : మేము మా మామయ్య ఊరుకు పోతాం టీచర్! మేము దసరా పండుగ అక్కడనే జరుపుకుంటాం.

టీచర్ : కరుణా! నువ్వు ఎక్కడికి వెళుతున్నావు?

కరుణ : ఈ సెలవులకు ఎక్కడికీ వెళ్లం టీచర్! కానీ మేము క్రిస్మస్ పండుగకు మా అమ్మమ్మ వాళ్లింటికి పోతాం. క్రిస్మస్ పండుగ బాగా జరుపుకుంటాం.

టీచర్ : పిల్లలూ! చూశారా! మనకు ఎన్ని పండుగలు ఉన్నాయో?

పిల్లలు : పండుగల గురించి చెప్పండి టీచర్!

టీచర్ : చైత్రమాసంలో మొదటి తిథి పాడ్యమి కదా! ఆరోజు వచ్చే పండుగనే "ఉగాది" అంటారు.

స్వప్న : అంటే మన తెలుగు వాళ్లందరికీ నూతన సంవత్సరం, 'హ్యాపీ న్యూ ఇయర్' అన్నమాట.

టీచర్ : చాలా మంచిగ చెప్పావు స్వప్నా. ఆరోజే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. కాబట్టి కొత్త బట్టలు ధరించడం, తీపి వంటకాలు చేసుకోవడం, షడ్రుచులతో పచ్చడిని చేసుకోవడం, రాబోయే ఏడాదంతా ఎట్లా ఉంటుందో తెలుసుకోవడానికి పంచాంగ శ్రవణం మొదలైనవి జరుపుకుంటాం. ఉగాది తరువాత తొమ్మిది రోజులకు, అంటే చైత్రమాస శుద్ధ నవమి రోజున "శ్రీరామనవమి"ని జరుపుకుంటాం. ఇది శ్రీరాముని జన్మదినం. ఈ రోజున సీతారాముల కల్యాణం చేసే సంప్రదాయం ఉన్నది.

దివ్య : టీచర్ ! దసరా పండుగ గురించి కూడా చెప్పండి.

టీచర్ : ఆశ్వయుజ మాసం శుద్ధ దశమి రోజున "దసరా" పండుగ జరుపుకుంటాం. రామును, రావణాసురున్ని సంహరించింది ఈరోజే. మహాభారతంలో పాండవులు జమ్మిచెట్టు మీద దాచిపెట్టిన ఆయుధాలు తీసింది ఈరోజే. అందుకే ఈ రోజును "విజయదశమి"గా పిలుస్తాం. దసరా పండుగ నాడు పాలపిట్టను చూస్తాం. జమ్మిచెట్టుకు పూజ చేస్తాం.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

దివ్య : బతుకమ్మ పండుగను కూడా అప్పుడే జరుపుకుంటారు కదా టీచర్!

టీచర్ : అవును, ఇదే సమయంలో "బతుకమ్మ పండుగ"ను కూడా ఎంతో సంబరంగ జరుపుకుంటాం. దసరా తరువాత 20 రోజులకు ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున "దీపావళి" పండుగ జరుపుకుంటాం. లోకాలను పట్టి పీడిస్తున్న నరకాసుర వధ జరిగిన సందర్భంగా ఈ పండుగ జరుపుకుంటారు. పటాకులు కాలుస్తారు. లక్ష్మీ పూజలు చేస్తారు.

తిరుమల : వినాయక చవితి కూడా చాల పెద్ద పండుగ కదా టీచర్!

టీచర్ : అవును తిరుమల! వినాయకుని పుట్టిన రోజును "వినాయకచవితి"గా, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజును "సంక్రాంతి"గా, శివలింగోద్భవం జరిగిన రోజును "శివరాత్రి" గా ఇట్లా ఎన్నో పండుగలు జరుపుకుంటాం. సరేగాని, రజియా! మీరు ఏమేం పండుగలు జరుపుకుంటారో చెప్పు.

రజియా : మేము రంజాన్, బక్రీద్, మొహర్రం మొదలగు పండుగలను చాలా గొప్పగా జరుపుకుంటాం టీచర్! అయితే "రంజాన్" అంటే నాకు చాలా ఇష్టం.

టీచర్ : "రంజాన్" అనేది ఇస్లాం క్యాలెండర్‌లో ఒక నెల పేరు. ఈ రంజాన్ నెలలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్ ఆవిర్భవించింది. అందుకే ముస్లింలందరూ ఈ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ఉండి, నెల చివర్న ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఇంకా, త్యాగానికి ప్రతీకగా నిలిచే 'బక్రీద్', 'మొహర్రం' పండుగలు కూడా పెద్ద ఎత్తున జరుపుకుంటారు.

కరుణ : టీచర్! మేము ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న "క్రిస్మస్" పండుగను చాలా బాగా జరుపుకుంటాం. ఆ రోజు క్రిస్మస్ చెట్టుని రంగురంగుల నక్షత్రాలతో, బల్బులతో అలంకరిస్తాం. దానికి చిన్న చిన్న గంటలు కూడా కడతాం. కొత్త బట్టలు ధరించి, చర్చిలో ప్రార్థనలు చేస్తాం.







Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

టీచర్ : అవును.... ఏసుక్రీస్తు జన్మించిన రోజైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా ఎంతో విశేషంగా జరుపుకుంటారు. ఏసు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం మెరిసింది. ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్లిన ముగ్గురు జ్ఞానులకు బాల ఏసు కనిపించాడట. అందుకే క్రైస్తవులు ఆరోజు నక్షత్రాలతో ఇంటిని అలంకరించుకుంటారు.

లలిత : టీచర్! మా లంబాడి తండాలో మేము "తీజ్" పండుగను జరుపుకుంటాం.

టీచర్ : పిల్లలూ! లలిత చెప్పేది విన్నారా? గిరిజనులకూ కొన్ని ప్రత్యేకమైన పండుగలుంటాయి. అందులో లంబాడీలు జరుపుకునే తీజ్ పండుగ ఒకటి. ఇది కన్నె పిల్లలు జరుపుకునే పండుగ. ఒక రకంగా బొడ్డెమ్మ పండుగ వంటిది. తండాలోని ఆడ పిల్లలు సీత్లా భవాని (లంబాడీ దేవత)కి పూజ చేసిన తరువాత ఈ పండుగ జరుపుతారు. అడవిలో దొరికే దుసేరు తీగలతో అల్లిన బుట్టలో, తండా నాయకుని చేత పుట్టమన్ను పోయించి, వాటిలో నానబెట్టిన గోధుమలు చల్లుతారు. తొమ్మిదో రోజున ఆడపిల్లలు, ఆ మొలకెత్తిన నారును అన్నదమ్ములకు ఇచ్చి, ఆశీర్వాదం తీసుకుని నృత్యాలు చేస్తూ వెళ్లి ఆ బుట్టలను నిమజ్జనం చేస్తారు.

పిల్లలు : టీచర్! మాకు వివిధ మతాల వారు జరుపుకునే ముఖ్యమైన పండుగల గురించి ఎంతో బాగా చెప్పారు.

టీచర్ : పేరుకు వివిధ మతాల పండుగలైనా, అందరం కలిసి జరుపుకుంటాం. హిందువులు చేసుకున్న పిండి వంటలు ఇతర మతాల వారికి పంచడం, పీర్ల పండుగ (మొహర్రం) హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకోవడం, వినాయక నిమజ్జనం రోజున ముస్లింలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి జనానికి నీళ్లందించడం, ముస్లిం పండుగలప్పుడు హిందువులను, క్రిస్టియన్లను భోజనానికి పిలువడం, ఇట్లా కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన సంప్రదాయం. మన తెలంగాణ రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అందరూ కలిసి మెలిసి పండుగలను ఆనందంతో జరుపుకుంటారు.



ఇంతలో బడి గంట మోగింది. పిల్లలందరు టీచర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపి ఇంటి దారిపట్టారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) ఉగాది పండుగను ఎట్లా జరుపుకుంటారో చెప్పండి.

(ఆ) మీ ప్రాంతంలో రంజాన్ పండుగను ఎట్లా జరుపుతారో చెప్పండి?

(ఇ) పండుగలు ఎందుకు జరుపుకుంటాం?



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

**(అ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

బొడ్డెమ్మ ఆడపిల్లల పండుగ. కన్నెపిల్లలు, బాలికలు తమ పెండ్లి ఘనంగా, మంచిగా జరుగాలని ఎంతో సంబురంగ జరుపుకుంటారు. ఈ పండుగ భాద్రపద బహుళ అమావాస్యకు ముందు ప్రారంభమవుతుంది. 9 రోజులు ఆడి పాడి అమావాస్యకు ముందే బొడ్డెమ్మలను నిమజ్జనం చేస్తారు. పుట్టమన్నుతో గద్దెను చేసి, ముగ్గులు పెట్టి దానిలో "వెంపలి చెట్టు" ను పెడుతారు. అక్కడే గౌరమ్మను పెట్టి పూలతో అలంకరించి ఆడుకుంటారు. ఇది బంజారాల తీజ్ పండుగను పోలి ఉంటుంది.

**ప్రశ్నలు:**

1. బొడ్డెమ్మ ఎవరి పండుగ?

   ________________________________________

2. బొడ్డెమ్మ పండుగ ఎప్పుడు వస్తుంది?

   ________________________________________

3. బొడ్డెమ్మ గద్దెను ఎట్లా చేస్తారు?

   ________________________________________

4. బొడ్డెమ్మ పండుగను ఎట్లా జరుపుకుంటారు?

   ________________________________________

5. బొడ్డెమ్మ పండుగ దేనిని పోలి ఉంటుంది?

   ________________________________________

**(ఆ) పాఠం చదవండి. ఏ పండుగ ఏ మాసంలో వస్తుందో పట్టికలో రాయండి.**

| పండుగ పేరు | మాసం | పండుగ పేరు | మాసం |
|---|---|---|---|
| శ్రీరామనవమి | | ఉగాది | |
| దీపావళి | | రంజాన్ | |
| దసరా | | క్రిస్మస్ | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) పండుగ రోజులకు మిగతా రోజులకు ఉండే తేడా ఏమిటి?

(ఆ) నీకు ఇష్టమైన పండుగ ఏది? ఎందుకు?

(ఇ) తీజ్ పండుగ గురించి రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం

(అ) కింది బొమ్మను చూడండి. లోపలి గుణింత అక్షరంతో బయటి అక్షరాలను కలిపి వీలైనన్ని పదాలు రాయండి.

వ క గ చ జ ట త డ ద న ప బ మ య ర ల

కో మా పు
కూ జా నా మో
య గా రి రై
చె తా వి సి
లు దీ

ఉదా : కోట

(ఆ) వర్షాకాలంలో వర్షాలు పడితే చెరువులు నీళ్ళతో కళకళలాడుతూ ఉంటాయి కదా! అట్లాగే ఏమేమి, ఎప్పుడెప్పుడు కళకళలాడుతూ ఉంటవో రాయండి.

| కళకళలాడేవి | ఎప్పుడెప్పుడు | వేటితో |
|---|---|---|
| ఉదా : చెరువులు | వర్షాలు కురిసినప్పుడు | నీళ్లతో |
| ఇల్లు | | |
| గుడి | | |
| బడి | | |
| ఆటస్థలం | | |
| తోట | | |
| ఊరు / వాడ | | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) 'బతుకమ్మ' పూల పండుగ కదా! అట్లే కింది పండుగలు దేనికి సంబంధించినవో రాయండి.

సంక్రాంతి : ____________________

హోళి : ____________________

ఉగాది : ____________________

మొహర్రం : ____________________

రాఖీ పౌర్ణమి : ____________________

వినాయక చవితి: ____________________

దీపావళి : ____________________

క్రిస్మస్ : ____________________



## V. సృజనాత్మకత

కింది గేయాన్ని పొడిగించండి.

గణపతి పండుగ చందమామ
గొప్పగ జరుపుతం చందమామ
భాద్రపద మాసంలో చందమామ
చవితి తిథి రోజు చందమామ
మట్టి గణపతి చేసి చందమామ

____________________


____________________

____________________

____________________

____________________

____________________





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలలో మహా ప్రాణాక్షరాలు గుర్తించి గీతగీయండి.**

| | | |
|---|---|---|
| 1) ఖగం | 2) ఘటం | 3) ఝషం |
| 4) కంఠం | 5) లాంఛనం | 6) దృఢంగ |
| 7) అతిథి | 8) బోధ | 9) సఫలం |
| 10) భగభగ | 11) భవంతి | 12) ఖండం |



**(ఆ) కింద ఇచ్చిన అక్షరాలలో అల్ప ప్రాణాక్షరాలు గుర్తించి రాయండి.**

క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రాజెక్టు పని



మీ బళ్ళో బతుకమ్మను పేర్చండి. బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగ జరుపండి. బతుకమ్మను ఎట్లా జరుపుకున్నారో రాయండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | పండుగలు ఎందుకు జరుపుకుంటామో సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. పట్టిక నింపగలను. | ఔను / కాదు |
| 3. | ఇష్టమైన పండుగ గురించి సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయాన్ని పొడిగించి రాయగలను. | ఔను / కాదు |



### సూక్తి

జనం సంఘటితమయ్యే కార్యమే మంచికార్యం. సామూహిక కార్యక్రమాల వల్లనే మనలో ఐక్యత ఏర్పడుతుంది.

– డా॥ బి.ఆర్. అంబేద్కర్



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 5. కాకుల లెక్క

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఎవరెవరున్నారు? ఏమేం ఉన్నాయి?
* పిల్లలు ఏం చేస్తున్నారు?
* పిల్లలు ఏమేం లెక్క పెడుతున్నారు? ఎందుకు లెక్కపెడుతున్నారు?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


తన ఆస్థానంలో ఉండే బీర్బల్ అంటే అక్బర్‌కు చాలా అభిమానం. ఇది ఆస్థానంలోని మిగిలిన వారికి నచ్చేది కాదు. తాము బీర్బల్ కన్నా తెలివైన వాళ్ళమని వాళ్ళ ఉద్దేశం. ఈ విషయాన్ని అక్బర్ గమనించాడు.

అక్బర్ ఒకనాడు సభలోని వాళ్ళందరినీ ఉద్దేశించి ఇట్లా అన్నాడు. "మీకు నేనొక పరీక్ష పెడుతున్నాను. అదేమంటే మన ఆగ్రా పట్టణంలో ఎన్ని కాకులు ఉన్నవో లెక్కబెట్టి చెప్పండి. సరైన జవాబు చెప్పినవారిని అందరికన్నా తెలివైనవారుగా ఒప్పుకుని మంత్రిపదవి ఇస్తాను".

అందరూ ఇదే అవకాశమనుకొని, తాము బీర్బల్ కన్నా తెలివైన వాళ్ళమని నిరూపించుకోవచ్చని కాకులను లెక్కబెట్టేందుకు పోయారు.

రాజుగారి ఆస్థానంలోని ఉద్యోగులందరూ ఊరిమీద పడి కాకులను లెక్కబెడుతుంటే ప్రజలంతా ముక్కు మీద వేలు వేసుకొన్నారు.


అందరూ ఊరంతా తిరుగుతూ ఇండ్లమీద, చెట్లమీద, నది ఒడ్డున, వీధుల్లో, వాడల్లో, చెత్తా చెదారాలలో వెతుకుతూ కాకులను లెక్కపెడుతునే ఉన్నారు.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అందరిలో ఒకటే భయం. ఎవరు తమకన్నా ముందు పోయి రాజుగారికి లెక్క చెబుతారో, తాము పెడుతున్న లెక్క సరైనది అవునో కాదో అని భయపడుకుంటూనే కాకులను లెక్కబెట్టసాగారు. కాని బీర్బల్ అయితే ఏమీ లెక్కపెట్టకుండా హాయిగా ఇంట్లో విశ్రాంతి తీసుకోసాగాడు.



రాజు చెప్పిన రోజు రానే వచ్చింది. అందరూ రాజుగారి సభలో కూర్చున్నారు.

"ఆగ్రా పట్టణంలో ఎన్ని కాకులున్నవో లెక్కపెట్టారా?" అని అక్బర్ అడిగాడు.

"ఇంకా లేదు ప్రభూ! మాకు ఇంకొంత సమయం కావాలి" అన్నారందరూ, బీర్బల్ తప్ప.

"బీర్బల్! నువ్వు చెప్పు" అన్నాడు అక్బర్.

"ప్రభూ! ఆగ్రా పట్టణంలో మొత్తం ఆరువేల ఎనిమిది వందల మూడు కాకులున్నాయి" అన్నాడు బీర్బల్.

వెంటనే ఒకతను లేచి...

"ప్రభూ! నేను ఎంతో కష్టపడి లెక్కపెడితే ఎనిమిది వేల కన్న ఎక్కువనే కాకులున్నాయి..... బీర్బల్ తప్పు చెబుతున్నాడు" అన్నాడు.

"లేదు ప్రభూ! నేను లెక్కపెడితే ఐదువేల కాకులే ఉన్నాయి" అన్నాడు మరొకతను.

"ఏం బీర్బల్! వీళ్ళ లెక్కకు నీ లెక్కకు అంత తేడా ఉన్నది కదా! సమాధానం చెప్పు" అన్నాడు అక్బర్ కోపంగా.

అందరూ బీర్బల్ పని అయిపోయిందని అనుకున్నారు. తమకు మంత్రిపదవి రాకపోయినా బీర్బల్ బండారం బయటపడి, అతని పదవి ఊడుతుందని, బీర్బల్ పీడ పోతుందని అందరు సంబురపడ్డారు.

అప్పుడు బీర్బల్, "ప్రభూ! నేను చెప్పిన సంఖ్యనే సరియైనది. మొదటి వ్యక్తి లెక్కపెట్టినప్పుడు కాకుల చుట్టాలు పక్క ఊరినుండి మన ఊరికి వచ్చాయి. అందుకే అతనికి ఎక్కువ కాకులు కనిపించాయి. రెండో వ్యక్తి లెక్కపెట్టేటప్పుడు మన ఊరి కాకులు పక్క ఊళ్ళోని చుట్టాల ఇంటికి పోయాయి. అందుకే లెక్క తక్కువ వచ్చింది" అన్నాడు.

బీర్బల్ సమయస్ఫూర్తికి అక్బర్ ఫక్కుమని నవ్వాడు. తమకంటే బీర్బల్‌కే తెలివితేటలు, సమయస్ఫూర్తి ఎక్కువ అని సభలోని వాళ్ళందరూ ఒప్పుకున్నారు.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) కాకుల లెక్క కథను సొంత మాటల్లో చెప్పండి.

(ఆ) బీర్బల్ కాకులను ఎందుకు లెక్కపెట్టలేదో చెప్పండి.



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) "ప్రభూ! నేను చెప్పిన సంఖ్యనే సరియైనది" అని ఎవరు ఎవరితో అన్నారు? ఆ పేరాను చదవండి. ఆ పేరాలో ఈ వాక్యం కింద గీత గీయండి.

(ఆ) పాఠం చదవండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పులను (✓) గుర్తించండి.

1. బీర్బల్ అంటే ఆస్థానంలోని మిగిలిన వారికి నచ్చేది కాదు. (     )
2. బీర్బల్ ఆగ్రా పట్టణంలోని కాకులను లెక్కించాడు. (     )
3. కాకులను లెక్కించడానికి బీర్బల్ ఇంకొంత సమయం కావాలన్నాడు. (     )
4. బీర్బల్ కాకుల లెక్క తగ్గడానికి కారణం "మన ఊరి కాకులు పక్క ఊరికి చుట్టాల ఇంటికి పోయాయి" అని చెప్పాడు. (     )
5. బీర్బల్‌కు తెలివితేటలు, సమయస్ఫూర్తి ఎక్కువ అని అందరూ ఒప్పుకున్నారు. (     )

(ఇ) పాఠం చదవండి. కింది వాక్యాల తర్వాత వచ్చే వాక్యాలు రాయండి.

1. మీకు నేనొక పరీక్ష పెడుతున్నాను.

_______________________________

2. రాజు చెప్పిన రోజు రానే వచ్చింది.

_______________________________

3. అందరిలోనూ ఒకటే భయం.

_______________________________

4. అందరూ బీర్బల్ పని అయిపోయిందనుకున్నారు.

_______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) బీర్బల్ ను చూసి ఆస్థానంలోని ఇతర ఉద్యోగులు ఎందుకు ఓర్వలేకపోయారు?

______________________________

______________________________

______________________________

(ఆ) బీర్బల్ గురించి సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

(ఇ) ఈ కథకు 'కాకుల లెక్క' అనే పేరు సరిపోయిందా? ఎందుకు?

______________________________

______________________________

______________________________




## IV. పదజాలం

(అ) కింది బొమ్మలు చూసి, పక్షులపేర్లు రాయండి.

1.  __________

2.  __________

3.  __________

4.  __________

5.  __________

6.  __________


SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) రామచిలుకతో సంబంధం ఉన్న పదాలు '◯' లో రాయండి.




(ఇ) పాఠం ఆధారంగా బహువచనాలు రాయండి.

1. కాకి ________ 2. ఉద్యోగి ________

3. వెయ్యి ________ 4. వంద ________

5. లెక్క ________ 6. కూర్చున్నాడు ________



## V. సృజనాత్మకత

కాకుల లెక్క కథను నాటకీకరణ చేయండి. మీ తరగతిలో ఎవరు బాగా నాటకీకరణ చేశారో చెప్పండి. వారిని అభినందించండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది వాక్యాల్లో మహా ప్రాణాక్షరాలు గుర్తించి రాయండి.

1. సాధన వల్ల పనులు సులభంగా సాధిస్తాం. (.................., ................)

2. పాఠంలోని కథ చదివాను. (.................., ................)

3. ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాలు కురుస్తాయి. (.................., ................)

4. మాఘమాసంలో రథసప్తమి పండుగ వస్తుంది. (.................., ................)

5. భోజనం చేసిన తర్వాత ఒక ఫలం తింటే మంచిది. (.................., ................)





SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) కింది వాటిని సరైన మహా ప్రాణాక్షరాలతో నింపండి.

1. మే.........ం  2. మ.......ం  3. .........ద్గం

4. వైకుం......ం  5. ........జన  6. ...........నం

7. స............  8. ............యం  9. ప్ర...........

## ప్రాజెక్టు పని



"కాకుల లెక్క" కథను చదివారు కదా! అక్బర్ బీర్బల్ కథలను అడిగి తెలుసుకోండి. వాటిలో ఒక కథను తరగతిలో చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?



| | |
|---|---|
| 1. కాకుల లెక్క కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. పాఠం ఆధారంగా తరువాత వచ్చే వాక్యాలు రాయగలను. తప్పు, ఒప్పులు గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. బీర్బల్ గురించి సొంతమాటల్లో రాయగలను | ఔను / కాదు |
| 4. కాకుల లెక్క కథను నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |

## సూక్తి

సమయస్ఫూర్తి, వివేకం, చాకచక్యం, కార్యశూరత
ఉన్నవారికి సర్వత్రా విజయం లభిస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 6. లేగదూడ

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మను చూడండి. బొమ్మలో ఏమేం కనిపిస్తున్నాయి?
* పిల్లలు ఏం చేస్తున్నారు? ఎందుకు?
* మనం జంతువులు, పక్షులను ఎందుకు పెంచుకుంటాం?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

ఊసులాడే మూగ
లేగ దూడను పిలువ
ఉరికురికి వచ్చింది
దరిజేరి నిలిచింది






చిరునవ్వుతో నేను
తలమీద దువ్వగనె
నా చెయ్యి నాకింది
చెవులు నిక్కించింది




ముద్దులొలికే లేగ
మెడతో మెడ కలుపంగ
మురిసింది తోకెత్తి
చెంగు నెగిరింది!



సరదాల సయ్యాట
సరిగ పందెం ఆట
గారాలు పోయింది
గంతేసి ఆడింది!

మీసాల తాతయ్య
కట్టె చప్పుడు విని
తుర్రుమని ఆ లేగ
పరుగు తీసింది!



(తర్వాత ఏమై ఉంటుంది?)

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) మీకు ఏ ఏ జంతువులంటే ఇష్టం? ఎందుకు? మీరు వాటికోసం ఏమేం చేస్తారు?



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది పదాలు చదవండి. ఇవి గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.



1. ఊసులాడే
2. దరిజేరి
3. చెవులు
4. ముద్దులొలికే
5. ఎగిరింది
6. సయ్యాట
7. గంతేసి
8. ఉరికురికి

(ఆ) గేయం చదవండి. లేగదూడ ఏమేం చేసిందో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

| | |
|---|---|
| లేగదూడను పిలువగానే | |
| తలమీద దువ్వగనె | |
| మెడతో మెడ కలపంగనె | |
| సరిగ పందెం ఆటలో | |
| తాతయ్య రాంగనే | |

(ఇ) పాఠంలో 'ఉరికురికి వచ్చింది' అని ఉన్నది కదా! 'ఉరికురికి' అంటే 'ఉరికి', 'ఉరికి' అని అర్థం. ఒకే పదం మళ్ళీ మళ్ళీ వచ్చింది కదా! ఇట్లాంటివి మరికొన్ని పదాలు చెప్పండి, రాయండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉదా: ఎగిరెగిరి ______ వినివిని ______

______ ______

______ ______

______ ______



### III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) లేగదూడను పిలువగానే ఉరికురికి వచ్చింది కదా! మీరు ఏయే సందర్భాలలో ఉరికురికి వస్తారు? ఎందుకు?

(ఆ) లేగదూడ మాదిరిగా మీకు తెలిసిన జంతువులేవి? వాటిలో మీకు ఏదంటే ఇష్టం? ఎందుకు?

(ఇ) గేయ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం

**(అ) కింది పదాలు జతపరిచి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఇల్లు | బలపం | ఉదా:- ఇల్లు - వాకిలి |
| 2. | నీరు | పంట | ................................ |
| 3. | పలక | వాకిలి | ................................ |
| 4. | పాడి | పెరుగు | ................................ |
| 5. | పాలు | నిప్పు | ................................ |

**(ఆ) కింది పదాల వరుస చదువండి. సరైన పదాన్ని గుర్తించి ' ◯ ' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సయ్యూటా | సయ్యుట | సయ్యాట | సియ్యాట |
| 2. | ఆవుపాలు | ఆవూపాల | అవుపాలు | ఆవుపలూ |
| 3. | వార్షం | వర్నం | వర్షం | వర్షాం |
| 4. | మాల్లెమొగ్గ | మెల్లెమొగ్గ | మిల్లెమొగ్గ | మల్లెమొగ్గ |



## V. సృజనాత్మకత

**కింది బొమ్మ చూసి పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో సంభాషణలు / కథ రాయండి.**






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పదాలు చదవండి. సరిగ్గా ఉన్నవాటికి '✓' గుర్తు, తప్పుగా ఉన్న వాటికి '✗' గుర్తు పెట్టి, సరిచేసి ఖాళీలలో రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | బయం | ( ) | ________ | 2. | కత | ( ) | ________ |
| 3. | సుఖం | ( ) | ________ | 4. | కాళీలు | ( ) | ________ |
| 5. | సారథి | ( ) | ________ | 6. | ఠమాఠలు | ( ) | ________ |
| 7. | ఆలుఘడ్డ | ( ) | ________ | 8. | పతంగి | ( ) | ________ |
| 9. | సీతాఫలం | ( ) | ________ | 10. | వంఖాయ | ( ) | ________ |
| 11. | రతం | ( ) | ________ | 12. | శిలాపలకం | ( ) | ________ |
| 13. | మిఠాయి | ( ) | ________ | 14. | భక్తి | ( ) | ________ |
| 15. | ఔషదం | ( ) | ________ | 16. | అంగడి | ( ) | ________ |
| 17. | భండ | ( ) | ________ | 18. | సీథ | ( ) | ________ |
| 19. | సంబాషణ | ( ) | ________ | 20. | బీముడు | ( ) | ________ |









SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రాజెక్టు పని



మీ పాఠశాల గ్రంథాలయంలోని కథల పుస్తకాలను తీసుకోండి. పక్షులకు సంబంధించిన ఒక గేయం / కథ చదివి దాని గురించి రాయండి. తరగతి గదిలో చదివి వినిపించండి.



## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| 1. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. గేయం ఆధారంగా పట్టికలో వివరాలు రాయగలను. | ఔను / కాదు |
| 3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. బొమ్మ చూసి సంభాషణలు / కథ రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

సృష్టిలోని ప్రతి జీవిపై ప్రేమ, దయ, సానుభూతి కలిగి ఉండాలి. అవసరమైనప్పుడు వాటికి సహాయం చేయాలి.

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 7. నీటి అందాలు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏమేం కనపడుతున్నాయో చెప్పండి
* పిల్లలు ఎక్కడున్నారు? వాళ్లు ఏం చేస్తున్నారు?
* మీరెప్పుడైనా అట్లాంటి ప్రదేశాలకు వెళ్లారా?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## లక్నవరం



లక్నవరం అంటే తెలుసా మీకు? అది విశాలమైన స్థలంలో రెండు గుట్టల మధ్య ఉన్న అందమైన చెరువు. అదే లక్నవరం చెరువు. జయశంకర్ జిల్లాలోని ములుగు మండలానికి దగ్గరలో ఉన్నది. ఇది అడవి ప్రాంతంలో గుట్టల మధ్య ఉన్న అందమైన విహారయాత్ర స్థలం. మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 212 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 75 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడి ప్రకృతి రమణీయత పర్యాటకులకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది.



ఈ చెరువును కాకతీయ రాజులు తవ్వించారు. ఎక్కువ వాననీళ్ళను నిల్వ ఉంచే చెరువుగా లక్నవరం పేరు పొందింది. ఈ చెరువు నీటివల్ల వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. ఈ చెరువులో పదమూడు ద్వీపాలు ఉన్నాయి. ఈ ద్వీపాల సౌందర్యం చూపరులను ఆకట్టుకుంటున్నది. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మూడు ద్వీపాలను కలుపుతూ రోప్‌వే ఏర్పాటు చేసింది. దీంతోపాటు చెరువులో ప్రయాణం చేయడానికి బోటింగ్ సౌకర్యం కల్పించింది. అప్పటి నుండి లక్నవరం సందర్శకులతో కళకళలాడుతున్నది.

## కుంటాల



ఆదిలాబాదును తెలంగాణ కాశ్మీరంగా భావిస్తారు. ఈ జిల్లాలో సహజసిద్ధమైన అడవులతో పాటు అందమైన జలపాతాలున్నాయి. మన రాష్ట్రంలోనే అతి ఎత్తయిన జలపాతంగా పేరు పొందిన "కుంటాల జలపాతం" నిర్మల్ జిల్లాలో ఉన్నది. ఉత్తర సహ్యాద్రి పర్వతశ్రేణుల్లో ఎత్తయిన కొండల నడుమ కడెం నదిపై ఉన్నది. పూర్వం శకుంతలా దుశ్యంతుల కథలో శకుంతల ఇక్కడే నివాసమున్నట్లు చెప్తారు. అందుకే మొదట్లో ఈ ప్రాంతాన్ని "కుంతల" అని పిలిచేవారు. రానురాను దీనిని "కుంటాల" గా పిలుస్తున్నారు. ఈ జలపాతం నిర్మల్ నుండి ఆదిలాబాద్ వెళ్ళే 44వ జాతీయ రహదారి మీద ఉన్న నేరడిగొండ మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. దాదాపు 145 అడుగులు (45 మీటర్లు) ఎత్తులో ఉన్నది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఈ జలపాతం పక్కనే లోతైన నీటి గుండాలు ఉన్నాయి. ఇక్కడ నీరు ప్రవహిస్తున్న చోట ఒక గుహ ఉన్నది. అందులో పురాతన శివలింగం ప్రతిష్ఠితమై ఉన్నది. ప్రతి శివరాత్రి రోజు ఇక్కడి గిరిజన ప్రజలు పూజలు నిర్వహిస్తారు. అందమైన అడవుల మధ్య ఉన్న కుంటాల జలపాతాన్ని చూడటానికి మన రాష్ట్రం నుండే కాక, దేశ విదేశాల నుండి కూడా చాలా మంది పర్యాటకులు వస్తారు.

## నాగార్జున సాగర్

తెలంగాణలో ప్రతి ఒక్కరు చూడదగిన ప్రాజెక్టు నాగార్జున సాగర్ ప్రాజెక్టు. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి కట్టడం. నల్లగొండ జిల్లాలో కృష్ణానది మీద దీన్ని నిర్మించారు. 1955లో భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశాడు. ఇక్కడి నుండి14 కి.మీ. లాంచిలో ప్రయాణం చేస్తే నాగార్జున కొండ వస్తుంది. ఇక్కడ పురావస్తు శాఖ వాళ్ళు జరిపిన తవ్వకాలలో అనేక బౌద్ధ శిల్పాలు దొరికినవి. అవి క్రీ.శ. 1-3 శతాబ్దం కాలం నాటివి. వీటికి ఒక మ్యూజియం ఏర్పాటు చేసి సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. ఇక్ష్వాక రాజులు ఈ ప్రాంతాన్ని విజయపురి పేరుతో పరిపాలించారు. నాగార్జునసాగర్ నుండి 10 కి.మీ ప్రయాణం చేస్తే అనుపు అనే ప్రదేశం వస్తుంది. ఇక్కడ బౌద్ధ మతానికి చెందిన నాగార్జునుడు విశ్వవిద్యాలయాన్ని నిర్మించాడు.



నాగార్జున సాగర్ భారత దేశంలో రెండవ అతిపెద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు. సాగునీరుతో పాటు, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. ఇక్కడ రోజు 810 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. నాగార్జున సాగర్ విద్యార్థుల విహారయాత్రకు అనువైన ప్రదేశం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) పాఠంలోని దర్శనీయ స్థలాల గురించి చెప్పండి.

(ఆ) 'లక్నవరం' చెరువు గురించి తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు చూసిన లేదా మీకు తెలిసిన చెరువు గురించి చెప్పండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) పాఠం చదువండి. ఇచ్చిన పదాలు దేనికి చెందినవో పట్టికలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. వరంగల్ | 2. నల్లగొండ | 3. ఆదిలాబాదు | 4. విద్యుత్ |
| 5. పదమూడు ద్వీపాలు | 6. శివలింగం | 7. కృష్ణానది | 8. కడెంనది |
| 9. రోప్ వే | 10. ములుగు | 11. విజయపురి | 12. నీటిగుండాలు |

| నాగార్జునసాగర్ | కుంటాల | లక్నవరం |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

(ఆ) పాఠం ఆధారంగా పట్టికలో వివరాలు రాయండి.

| అంశం | ఉన్న ప్రాంతం | జిల్లా | గొప్పదనం |
|---|---|---|---|
| లక్నవరం | | | |
| కుంటాల | | | |
| నాగార్జునసాగర్ | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) చెరువుల వల్ల ఏయే ఉపయోగాలుంటవో రాయండి.

(ఆ) నీళ్ళు ఉన్న ప్రదేశాలకు విహార యాత్రలకు పోతే ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

(ఇ) నదుల మీద ఆనకట్టలు ఎందుకు కడుతారు?



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం









**(అ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది. దానిని గుర్తించండి**

1. చెరువు, కుంట, సరస్సు, నది.
2. మందారం, గులాబి, కలువ, మల్లెలు.
3. గోదావరి, కృష్ణా, లక్నవరం, మంజీరా.
4. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, హైదరాబాద్, జూరాల.

**(ఆ) ఆనకట్టకు సంబంధించిన పదాలు రాయండి.**

ఉదా: నది ________ ________ ________

________ ________ ________ ________

**(ఇ) కింది పదాలను వరుస క్రమంలో రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: | మేఘాలు | పంటలు | వర్షం | చెరువు |
| | మేఘాలు | వర్షం | చెరువు | పంటలు |
| 1. | వర్షాలు | పంటలు | చెరువు | సంతోషం |
| | ________ | ________ | ________ | ________ |
| 2. | ఆనకట్ట | నది | కాలువలు | వ్యవసాయం |
| | ________ | ________ | ________ | ________ |
| 3. | చేపలు | అంగడి | చెరువు | ఆదాయం |
| | ________ | ________ | ________ | ________ |
| 4. | ఆనకట్ట | పంటలు | నదులు | కాలువలు |
| | ________ | ________ | ________ | ________ |



## V. సృజనాత్మకత

**చెరువు బొమ్మ గీయండి. దాంట్లో తామరలు, కలువలు గీయండి. చెరువు గట్టున పెద్దచెట్టు గీసి రంగులు వేయండి. దాని గురించి రాయండి.**

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలు చూడండి!**

అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరుచేసి పట్టికలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అనప | పలక | ఔషధం | ఇటుక | గంప |
| శంఖం | ఎలుక | తడక | భయం | ఓటు |
| ఊయల | పటపట | ఏనుగు | ఈల | ఈగ |
| కంకర | ఉడుత | మఠం | ఐరావతం | ఖరం |
| ఒకటి | చకచక | ఆట | బలపం | ఏడు |



| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

**(ఆ) పాఠంలోని 4వ పేరాలో అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరుచేసి పట్టికలో రాయండి.**

| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది పదాలు చదువండి. గీతగీసిన అక్షరాల మధ్య ఉన్న తేడా గమనిస్తూ, స్పష్టంగా పలకండి.

| | | |
|---|---|---|
| అటక | – | ఆట |
| ఇల | – | ఈగ |
| ఉడత | – | ఊయల |
| ఎలుక | – | ఏతం |
| ఒకటి | – | ఓడ |





పై పదాలలో అక్షరాలు చదివారు కదా! అచ్చులలో పొట్టిగా పలికే వాటిని 'హ్రస్వాలు' అని, దీర్ఘం తీసి పలికే వాటిని 'దీర్ఘాలు' అని అంటారు.

## ప్రాజెక్టు పని




మీ జిల్లాలోని చెరువుల వివరాలు సేకరించి చార్టులో రాసి ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | దర్శనీయ స్థలాల గురించి చెప్పగలను. | (ఔను / కాదు) |
| 2. | పాఠం చదివి పట్టికలో వివరాలు రాయగలను. | (ఔను / కాదు) |
| 3. | చెరువుల వల్ల ఉపయోగాలు రాయగలను. | (ఔను / కాదు) |
| 4. | చిత్రం గీసి రంగులువేసి దాని గురించి రాయగలను. | (ఔను / కాదు) |

## సూక్తి



నీరు ఎంత విలువైనదో బావి ఎండిపోయే వరకూ తెలియదు. ప్రకృతి సహజ వనరు అయిన నీటిని, నీటి అందాలని కాపాడడం మన కర్తవ్యం.

– థామస్ ఫుల్లర్




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 8. మతిమరుపు ఈగ

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.




ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఎవరెవరు కనపడుతున్నారో చెప్పండి?
* పిల్లవాడు ఏమని అడుగుతున్నాడు? ఎందుకు?
* మీరిట్లా ఎక్కడైనా, ఏవైనా మరిచిపోయారా? ఎప్పుడు?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అనగా అనగా అనగా ఓ ఈగ –

ఓ రోజున ఆ ఈగ ఇల్లలుకుతూ అలుకుతూ తన పేరే మరిచిపోయింది. "నా పేరే మరిచిపోతే ఎట్ల? నాపేరు ఏమిటి?" అని ఆలోచిస్తూ, ఆలోచిస్తూ పెరట్లోకి పోయింది. ఛెంగున ఎగిరే ఓ లేగదూడ ఎదురైంది. ఈగ దాన్ని ఆపి.....




"ఛెంగున ఎగిరే లేగమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!" అని అడిగింది.

ఈ మాటకు లేగదూడ –

"నీపేరా! నాకేం తెలుసు? మా అమ్మను అడిగి చూడు" అంటూ ఛెంగున ఎగిరి వెళ్ళిపోయింది.

ఈగ ఎగురుతూ ఆవు ముందు వాలింది.

ఆవుతో బతిమిలాడుతూ ఇట్లా అన్నది.



"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!"

ఆ మాటకు ఆవు తెల్లబోతూ "నీపేరా! నాకేం తెలుసు? అయినా! నన్ను మేపే ఆ మల్లన్నను అడిగి చూడు!" అంటూ తల తిప్పుతూ తన తొవ్వలో తాను వెళ్ళిపోయింది.

"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా
నాపేరేమిటో చెప్పన్నా!"

అని జాలిగా అడిగింది.

మల్లన్న కొంచెంసేపు ఆలోచించి
"నీపేరా! నాకేం తెలుసు? ఆ నీడనిచ్చే
చెట్టును అడుగు!"
అని సలహా ఇచ్చిండు.

ఈగ దబదబా ఎగిరింది. చెట్టు ముందర వాలింది.



"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!"



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అని చెట్టు చుట్టూ తిరిగి బేలగా అడిగింది.
ఆ మాటకు చెట్టు "నీపేరా? నాకేం తెలుసు?
నా నీడన పడుకున్న ఆ గుర్రాన్ని అడిగి చూడు"
అని సలహా ఇచ్చింది.
ఈగ అక్కడనే ఉన్న గుర్రాన్ని చూసి
"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకిందా ఓ గుర్రమా!
నాపేరేమిటో చెప్పమ్మా!"
అని అడిగింది.
ఆ మాటకు గుర్రం ఈగను ఎగాదిగా చూసి
"నీపేరా! నాకేం తెలుసు?
నా కడుపులో ఉన్న పిల్లను అడిగి చూడు!"
అన్నది వెక్కిరింపుగా. ఈగ వెంటనే –
"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకిందా ఓ గుర్రమా!
గుర్రం కడుపులో పిల్లమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా! చెప్పమ్మా!"
అని నోరారా అడిగింది.
అడుగంగనే కడుపులోని గుర్రం పిల్ల "ఇహిహీ .....
నీపేరా .......... ఈగ కదూ?
ఇహిహీ..." అంటూ నవ్వింది.

ఈగ "హమ్మయ్య" అనుకుంటూ –
"అవును ఈగ కదా! నాపేరు ఈగ కదా!
నాపేరు ఇంక యాదిమరువ

ఈగంటె ఈగనా
ఊరు వాడా ఏలనా?"
అంటూ గిర్రున తిరిగి ఇంట్లోకి తుర్రుమని
పోయింది. ఎందుకో తెలుసా?
సగంలో ఆపేసిన ఇల్లు అలకటానికి.



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) 'ఈగ' కథను సొంత మాటల్లో చెప్పండి.

(ఆ) 'ఈగ' వలె మీరు కూడా ఎప్పుడైనా ఏదైనా మరిచిపోయారా?
ఏం మరిచిపోయారు? ఎప్పుడు?

(ఇ) మీరు మరిచిపోయింది జ్ఞాపకం రాకుంటే మీకెట్లా అనిపిస్తుంది? అప్పుడేం చేస్తారు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది వాక్యాలు తప్పుగా ఉన్నాయి. పాఠం ఆధారంగా వాటిని సరిచేసి రాయండి.

ఛెంగున ఎగిరే గుర్రమా! ______

గుర్రం కడుపులో లేగమ్మా! ______

ఆవును మేసే చెట్టమ్మా! ______

నీడనిచ్చే మల్లన్నా! ______

చెట్టు కింద ఓ ఆవమ్మా! ______

లేగను కన్న పిల్లమ్మా! ______

(ఆ) పాఠం ఆధారంగా ఈగకు ఏమేం కలిశాయి? ఈగ ఎవరెవరిని ఎట్లా అడిగిందో పట్టికలో వివరాలు రాయండి.

| ఈగకు కలిసినవి | ఈగ అడిగిన విధం |
|---|---|
| ఉదా: లేగదూడ | ఛెంగున ఎగిరే లేగమ్మా!<br>నా పేరేమిటో చెప్పమ్మా! |
| | |
| | |
| | |
| | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) ఈగ మతిమరుపుతో తన పేరు మరిచిపోయింది కదా! మరి మనం పేరు మరిచిపోతే ఏమవుతుంది?

______________________________

______________________________

______________________________

(ఆ) మీరు చదివిన విషయాలు మరిచిపోకుండా ఉండడానికి ఏం చేస్తారు?

______________________________

______________________________

______________________________

(ఇ) మతి మరుపు ఈగ కథను సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________



## IV. పదజాలం

(అ) 'ఈగ' చిన్నది కదా! ఇట్లా ఈగలాగ చిన్నగా ఉండే కీటకాల పేర్లు రాయండి.

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

(ఆ) కింది పదాలు చదవండి. జతపరిచి రాయండి.

ఉదా: ఎగాదిగా చూడడం.

| | | | |
|---|---|---|---|
| ఎగాదిగా | నవ్వడం | 1. | ________ |
| గబగబా | కొరకడం | 2. | ________ |
| పకపకా | పారడం | 3. | ________ |
| పటపటా | చూడడం | 4. | ________ |
| గలగలా | మెరవడం | 5. | ________ |
| తళతళ | నడవడం | 6. | ________ |



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## V. సృజనాత్మకత

ఈగ తనపేరు మరిచిపోయి అందరిని తనపేరేమిటని పాట రూపంలో అడిగింది కదా! బొమ్మను చూడండి. ఈగ లాగా కాకి ఏం మరిచిపోయిందో, ఎవరెవరిని అడిగిందో గేయ రూపంలో రాయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పట్టికలోని హ్రస్వ అక్షరాలు గుర్తించి, వాటికి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | కి | ను | ఆ | జా | బూ |
| పా | స | ధ | ఐ | చీ | వ |
| హా | శ | ఈ | అ | ర | జ |
| ష | ఓ | మే | ఘ | ఊ | ఏ |
| ఔ | తె | ఇ | ఫొ | ధ | మా |
| ళ | పు | ఠ | దూ | భ | ట |


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) పాఠం చదువండి. పాఠంలో హ్రస్వ అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.**

______________________        ______________________

______________________        ______________________

______________________        ______________________

______________________        ______________________

______________________        ______________________

______________________        ______________________

## ప్రాజెక్టు పని



ఏదైనా కథల పుస్తకం నుండి మీకు నచ్చిన కథను చదువండి. దాన్ని రాయండి. తరగతిలో చెప్పండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | ఈగ కథను సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా పట్టిక నింపగలను. | ఔను / కాదు |
| 3. | ఈగ కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బొమ్మ చూసి గేయం రాయగలను. | ఔను / కాదు |

**సూక్తి** విద్యార్థులు ఏకాగ్రతతో, శ్రద్ధతో చదువాలి. అర్థం చేసుకోవాలి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 9. ఏమేమి చూడాలి?

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**

* బొమ్మలో ఏమేం కన్పిస్తున్నాయి?
* బొమ్మలోని పిల్లలు ఏం చేస్తున్నారు? మీరెప్పుడైనా ఇట్లా చేశారా?
* మీకు ఎట్లాంటి బొమ్మలు గీయడమంటే ఇష్టం? ఎందుకు?

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?

పక్షి పక్షి ఎగిరె తీరునే చూడాలి!
ప్రకృతిచ్చిన పక్షి రంగులను చూడాలి. ॥ఏమేమి॥

ఏటి సొగసులు ఊట చెలిమెలను చూడాలి!
నదుల నడకల తీరు మిలమిలలు చూడాలి! ॥ఏమేమి॥

చెట్టు చేమకు పూసే పువ్వులను చూడాలి!
చెట్ల కొమ్మల చిట్టి పిందెలను చూడాలి! ॥ఏమేమి॥

కొండ కోనల వెండి వెలుగులను చూడాలి!
అడవి అంచున మేసే పశువులను చూడాలి! ॥ఏమేమి॥

పశుల మందల లేగదూడలను చూడాలి!
గొర్లమేకల వెంట కుక్కలను చూడాలి! ॥ఏమేమి॥



TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) మనం ఏమేమి చూడాలి? ఎందుకు చూడాలి? చెప్పండి.



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది వాక్యాలు చదవండి. గేయం చూసి వాక్యంలోని పదాలు సరిచేసి రాయండి.

1. ఏటిసొగసులు, చెలిమెలను ఊట చూడాలి!

______________________________

2. నదుల తీరు నడకల చూడాలి మిలమిలలు!

______________________________

3. చేమకు చెట్టు పువ్వులను పూసే చూడాలి!

______________________________

4. కొమ్మల చెట్ల పిందెలను చిట్టి చూడాలి!

______________________________

(ఆ) గేయం చదవండి. గేయం ఆధారంగా వేటికి సంబంధించినవి, ఏమేం చూడాలో రాయండి.

1. పక్షులకు సంబంధించినవి ______________________________

2. నదులకు సంబంధించినవి ______________________________

3. చెట్లకు సంబంధించినవి ______________________________

4. పశువులకు సంబంధించినవి ______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) చెట్లవల్ల మనకు పండ్లు, పూలు వస్తున్నాయి కదా! చెట్లతో ఇంకా ఏమేం లాభాలు ఉన్నాయి?

______________________________

______________________________

______________________________

(ఆ) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________



## IV. పదజాలం

(అ) ప్రకృతిలో ఏమేం కనిపిస్తవో రాయండి. ఉదా : పక్షులు

__________ __________ __________ __________

__________ __________ __________ __________

(ఆ) ఈ పాఠంలో చెట్టుచేమ, కొండాకోన అనే పదాలున్నాయి కదా! ఇటువంటివి నాలుగు పదాలు రాయండి.

__________ __________ __________ __________



## V. సృజనాత్మకత

కింది గేయ పాదాలను పొడిగించండి.



ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
రామచిలుకల పలుకు పద్ధతిని చూడాలి!
పాటపాడే కోకిలల సొగసును చూడాలి!

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .





SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## VII. భాషను గురించి తెలుసుకుందాం!

**కింది పదాలలో ఎక్కడ దీర్ఘాక్షరాలు ఉండాలో గుర్తించండి. వాటిని సరిచేసి రాయండి.**

ఉదా: కురి - కూర

| | | |
|---|---|---|
| 1) మట ______ | 6) తెలు ______ | 11) టొపి ______ |
| 2) కిటకం ______ | 7) చమంతి ______ | 12) మెడరం ______ |
| 3) కడయి ______ | 8) పతకం ______ | 13) చెమకు ______ |
| 4) సుశిల ______ | 9) కుజ ______ | 14) కొనల ______ |
| 5) మెక ______ | 10) సితాఫలం ______ | 15) లెగదుడ ______ |

## ప్రాజెక్టు పని



ప్రకృతి అందాలను తెలిపే చిత్రాలు సేకరించి, వాటి గురించి రాసి, తరగతిలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగంతో పాడి, అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2) | గేయం ఆధారంగా గేయ పాదాలను సరిచేయగలను. | ఔను / కాదు |
| 3) | గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | గేయాన్ని పొడిగించగలను. | ఔను / కాదు |

**సూక్తి**

ప్రకృతి మనకు గాలి, నీరు, ఆహారం, అందం, ఆనందాన్ని ఇస్తున్నది. మరి మనం ప్రకృతి పట్ల, సాటిప్రాణుల పట్ల ఎట్లా ఉంటున్నామో ఆలోచించాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 10. వేమన శతకం

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏం జరుగుతున్నది?
* ఇట్లాంటి కార్యక్రమాలు మీ బళ్ళో ఎప్పుడైనా జరిగాయా?
* నీవు వాటిలో పాల్గొంటే ఏ కళను ప్రదర్శిస్తావు?
* నీకు వచ్చిన ఒక పాట లేదా పద్యం చదువు.

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : చెడ్డవాడు ఆర్భాటంగా మాట్లాడుతాడు. మంచివాడు ప్రశాంతంగా మాట్లాడుతాడు. కంచు ఖంగున మోగుతుంది. కాని బంగారం అట్లా మోగదు కదా!

2

ఉప్పుకప్పురంబు నొక్క పోలిక నుండుc
జూడ జూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : ఉప్పు – కర్పూరం రెండు చూడటానికి పైకి తెల్లగానే ఉంటాయి. కాని చప్పరించి చూస్తే రుచులు వేరుగా ఉంటాయి. అట్లాగే మానవులందరు పైకి ఒకే మాదిరి కనిపిస్తారు. కానీ వారి గుణాలను బట్టి మంచి వారెవరో, చెడ్డ వారెవరో తెలుస్తుంది.

3

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగc దినగ వేము తియ్యనుండు
సాధనమున బనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : మళ్లీ మళ్లీ పాడుతూ ఉంటే రాగం చక్కగా కుదురుతుంది. మళ్లీ మళ్లీ తినడం వల్ల చేదైన వేప కూడా తియ్యగా అనిపిస్తుంది. అట్లాగే, ఏ పనినైనా పదే పదే చేయడం వల్ల అనుకూలంగా మారుతుంది.

4

అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెమైన నదియు గొదువగాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : వీలుకాని చోట గొప్పవాళ్లమని అనుకోకూడదు. అక్కడ మన గొప్పదనం కనిపించకపోయినా తక్కువేమి కాదు. ఎలాగంటే పెద్ద కొండ అద్దంలో చాలా చిన్నదిగానే కనపడుతుంది కదా!


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



5

ఇనుము విరిగెనేని ఇరుమారు ముమ్మారు
కాచి యతుకవచ్చు గమ్మరీడు
మనసు విరిగెనేని మరియంట నేర్చునా!
విశ్వదాభిరామ వినురవేమ!


తాత్పర్యం : కమ్మరి విరిగిన ఇనుప వస్తువుని ఎన్ని సార్లయినా కొలిమిలో కాల్చి అతికిస్తాడు, కాని మనసు విరిగితే దాన్ని అతుకలేము.



6

తప్పులెన్ను వారు తండోపతండంబు
లుర్వీజనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!


తాత్పర్యం : లోకంలో ప్రతి మానవుడు తప్పు చేస్తాడు కాని ఎదుటి వారి తప్పుల్నే లెక్కిస్తాడు. తప్పు పట్టే వారికి తమ తప్పు తెలువదు.



7

తల్లిఁదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యం : తల్లిదండ్రులపై దయలేని కొడుకు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే! పుట్టలో చెదలు పుడుతుంది. నాశనమవుతుంది. దానివల్ల ఎవరికి ఏం లాభం?



8

మేడిపండు చూడ మేలిమైయుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యం : మేడిపండు పైకి నిగనిగలాడుతూ ఉంటుంది కాని పొట్ట చీల్చి చూస్తే పురుగులుంటాయి. అట్లాగే పిరికివాడు పైకి బింకంగా కనిపించినా వానిలో పౌరుషమేమీ ఉండదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) పద్యాల పోటీ అంటే తెలుసా? ఎట్లా జరుపుతారు? నువ్వయితే ఏ ఏ పద్యాలు పాడుతావు?

(ఆ) పద్యాలను కంఠస్థం చేయండి, రాగంతో పాడండి.

### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది భావాలకు తగిన పద్యపాదాలు రాయండి.

1. మంచివాడు మృదువుగా మాట్లాడుతాడు.

2. ప్రయత్నంతో పనులన్నీ సాధించవచ్చు.

3. మనస్సు విరిగితే అతుకలేము.

4. పైకి చూడడానికి మేడిపండు బాగానే కనపడుతుంది.

(ఆ) కింది పద్యంలో తారుమారైన పద్యపాదాలను క్రమంలో రాయండి.

పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!
పుట్టనేమి వాడు గిట్టనేమి?
తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఇ) కింది పద్యాలు పూరించండి.**

1. అనువుగాని చోట ________________

________________________________

________________________________

________________ వినురవేమ!



2. అల్పుడెప్పుడు ________________

________________________________

________________________________

________________ వినుర వేమ!



**III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)**

**(అ) పురుషులలో పుణ్య పురుషులు వేరు ఎందుకు?**

________________________________

________________________________

________________________________

________________________________

**(ఆ) తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడిని చెదలతో ఎందుకు పోల్చాడు?**

________________________________

________________________________

________________________________

________________________________

**(ఇ) మనసు విరగడం అంటే మీకేం అర్థమైంది?**

________________________________

________________________________

________________________________

________________________________



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## IV. పదజాలం

**(అ) కింది పదాల వంటివి మరికొన్ని రాయండి.**

ఉదా: కొట్టకు, తిట్టకు.

1. ________ 4. ________ 7. ________

2. ________ 5. ________ 8. ________

3. ________ 6. ________ 9. ________

**(ఆ) కింది పదాలను జంటపదాలు అంటారు. ఇట్లాంటి పదాలు మరికొన్ని రాయండి.**

ఉదా: మంచి - చెడు, తడి - పొడి

________ ________

________ ________

________ ________

________ ________

**(ఇ) పట్టిక చదువండి. పదాల ఆధారంగా వీలైనన్ని వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| నేను<br>హరి<br>మాధవి<br>అలీ<br>జాన్సన్<br>లక్ష్మి | ఆదివారం<br>సోమవారం<br>శుక్రవారం<br>బుధవారం | ఊరికి<br>సినిమాకు<br>సర్కస్‌కు<br>జాతరకు<br>బజారుకు | పోయింది<br>పోయాడు<br>పోయాను |

ఉదా: నేను ఆదివారం సినిమాకు పోయాను.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఈ) కింద గీత గీసిన పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. ఈ ఉర్విలో ఎన్నో రకాల చెట్లున్నాయి. __________

____________________

2. మంచిపనులు చేసే వారిని సజ్జనులు అంటారు. __________

____________________

3. నేనే అధికుడనని ఎప్పుడూ అనుకోకూడదు. __________

____________________

4. జాతరకు జనాలు తండోపతండాలుగా వచ్చారు. __________

____________________

**(ఉ) కింద గీత గీసిన పదాలకు వ్యతిరేకార్థం ఇచ్చే పదాలు రాయండి.**

1. కోపం వల్ల గొప్పతనం తగ్గిపోతుంది. __________
2. దుర్జనుల స్నేహం చేయవద్దు. __________
3. ముగ్గురు మిత్రులు ముచ్చు గుణము లేనివారు. __________
4. పిరికివానిగా ఉండకూడదు. __________
5. మన మేలు కోరువాడు స్నేహితుడు. __________



## V. సృజనాత్మకత

**పద్యాల తాత్పర్యాల ఆధారంగా ఉండవలసిన, ఉండకూడని గుణాల పట్టిక రాయండి. వాటితో సూక్తులు తయారు చేయండి.**



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలు స్పష్టంగా చదవండి. వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | చక్కనిచుక్క | పాలబుగ్గ | రచ్చబండ | పూలసజ్జ |
| కొత్తమెత్త | పాలపిట్ట | కొత్రమట్ట | అమ్మమాట | రొయ్యలు |



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) ఈ కింది అక్షరాలు స్పష్టంగా పలకండి.

ప్ప క్క గ్గ చ్చ జ్జ ట్ట త్త ద్ద న్న

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని "ద్విత్వాలు" లేదా "ద్విత్వాక్షరాలు" అంటారు.

(ఇ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలు రాయండి. మీకు తెలిసిన మరికొన్ని పదాలు రాయండి.

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

## ప్రాజెక్టు పని



శతక పద్యాలు సేకరించండి. నచ్చిన పద్యాలు రాసి, తరగతిలో చదివి వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?



1. పద్యాలు కంఠస్థం చేసి రాగయుక్తంగా చదువగలను. ఔను / కాదు
2. పద్య పాదాలు సరిచేసి, పద్యాలు పూరించగలను. ఔను / కాదు
3. పద్యాల తాత్పర్యాలు సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. ఉండాల్సినవి, ఉండకూడనివి - పట్టిక, సూక్తులు రాయగలను. ఔను / కాదు

## సూక్తి



మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవదాయకమైన విషయం. - అబ్రహం లింకన్



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 11. తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి?
* ఇవి ఎక్కడ ఉన్నవో తెలుసా?
* తెలంగాణ రాష్ట్రం అనగానే గుర్తుకు వచ్చే మరికొన్ని అంశాలు చెప్పండి?


పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మన తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది త్యాగధనుల ఆకాంక్షల ప్రతిరూపం. దాదాపు ఆరు దశాబ్దాలు మన భాష, సంస్కృతి, అస్థిత్వం కోసం జరిపిన పోరాటంలో చివరికి విజయం సాధించింది తెలంగాణ. జూన్ 2, 2014 రోజున భారతదేశంలో 29 వ రాష్ట్రంగా అవతరించింది.

తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి ఆధ్వర్యంలో మన రాష్ట్ర చిహ్నాలను ఎంపిక చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలంగాణ రాష్ట్రానికి అధికారిక చిహ్నాలను ఎంచుకున్నారు.

మన రాష్ట్ర జంతువుగా 'జింక,' రాష్ట్రపక్షిగా 'పాలపిట్ట', రాష్ట్రవృక్షంగా 'జమ్మిచెట్టు' (శమీవృక్షం), రాష్ట్ర పుష్పంగా 'తంగేడుపువ్వు' ను ఎంపిక చేశారు.

తెలంగాణ ప్రజల భోళాతనానికి, ప్రేమకు గుర్తుగా జింకను తీసుకొని రాష్ట్ర జంతువుగా ఎంపికచేశారు. అంతేకాకుండా అడవుల్లో నివసించే జింకలు అంతరించి పోతున్న సందర్భంగా, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని జింకను రాష్ట్ర జంతువుగా ఎంపిక చేశారు.

పాలపిట్ట తెలంగాణ సంస్కృతిలో భాగం. దసరా పండుగ రోజు తెలంగాణ ప్రజలు ఊరి పొలిమేర దాటి వెళ్ళడం ఒక ఆనవాయితి. అలా వెళ్ళిన ప్రజలు ఆకాశంలో స్వేచ్ఛగా తిరిగే పాలపిట్టను చూడడం ఒక రివాజు. పాలపిట్టను దర్శనం చేసుకుంటే పాపాలు తొలగి పోతాయని నమ్మకం. స్వేచ్ఛకు చిహ్నంగా పాలపిట్టను రాష్ట్రపక్షిగా ఎంపిక చేశారు.

భారతంలో పాండవులు వనవాసం చేస్తున్న వేళ తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీదనే దాచిపెట్టారని, వాటి ద్వారానే విజయం సాధించారని పురాణకథ చెబుతున్నది.



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



తెలంగాణలోనే అతిపెద్ద పండుగ దసరా పండుగ.


ఆ రోజు పాలపిట్టను చూడటానికి ఊరి పొలిమేర దాటి, పాలపిట్టను చూసిన ప్రజలు జమ్మిచెట్టును పూజించి దాన్ని తీసుకొని మిత్రులకు ఇచ్చి అలాయి బలాయి తీసుకుంటారు. అలాగే తెలంగాణలో జమ్మి ఆకుల్ని 'బంగారం' అని కూడా పిలుస్తారు. చిన్నవాళ్ళు పెద్దవాళ్ళకు బంగారాన్ని ఇచ్చి, కాళ్ళు మొక్కి దీవెనలు తీసుకుంటారు. జమ్మిచెట్టు విజయానికి గుర్తు కాబట్టి తెలంగాణా రాష్ట్రానికి ఈ వృక్షాన్ని చిహ్నంగా ఎంపిక చేశారు.

**"బతుకమ్మ సిగలోన తంగేడుపువ్వు**

**బతుకంతా బంగారమై నవ్వు"**

బతుకమ్మకు బంగారం రంగుల్ని అద్దేది తంగేడుపువ్వు. తాంబాళంలో తంగేడుపూలు లేనిదే బతుకమ్మ తయారు కాదు. స్త్రీలకు తంగేడుపూలతో సింగారించిన బతుకమ్మ పండుగే పెద్ద పండుగ. భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో ఇట్లా పూలతోని పండుగ చేసుకొనే సందర్భాలు తక్కువ. తంగేడుపూలకు ఔషధ గుణమున్నది. పసుపు వర్ణపు తంగేడు పువ్వు తెలంగాణ రాష్ట్ర సిగలో పుష్పమై అలంకరించబడింది. తెలంగాణ రాష్ట్ర చిహ్నమైంది. తెలంగాణ స్త్రీ పవిత్రంగా ఆడుకునే బతుకమ్మ పండుగను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

తంగేడుపువ్వు, పాలపిట్ట, జమ్మిచెట్టు, జింక ఇవన్నీ కూడా మన సంస్కృతిలో భాగం. తెలంగాణ ప్రజల మనస్సుకు అద్దం పట్టేవి. మన తెలంగాణ రాష్ట్రానికి మనకు సంబంధించిన వాటిని అధికారికంగా రాష్ట్ర చిహ్నాలుగా ప్రభుత్వం ఎంపిక చేయడం అందరికి ఎంతో సంతోషాన్ని కలిగించింది.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) రాష్ట్ర చిహ్నాలు ఏవి? వాటి గురించి చెప్పండి.

(ఆ) తంగేడుపువ్వునే రాష్ట్ర పుష్పంగా ఎందుకు ఎన్నుకున్నారు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) పాఠం చదువండి. రాయండి.

1. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు ____________

2. తెలంగాణ రాష్ట్ర జంతువు ____________ పక్షి ____________

   వృక్షం ____________ పుష్పం ____________ పండుగ ____________

3. జమ్మి ఆకులను ఈ రకంగా కూడా పిలుస్తారు ____________

(ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

మనదేశం భారతదేశం. ప్రపంచంలోని అన్ని దేశాలకు అధికారిక చిహ్నాలు ఉంటాయి. అదే విధంగా మన దేశానికి కూడా చిహ్నాలు ఉన్నాయి. వీటిని జాతీయ చిహ్నాలు అంటారు. మూడు రంగుల జెండా మన జాతీయ జెండా. జాతీయ పక్షి నెమలి, జాతీయ జంతువు పులి, జాతీయ వృక్షం మర్రిచెట్టు, జాతీయ పుష్పం తామర, జాతీయ ఫలం మామిడిపండు.

దేశ సమగ్రతకు, సమైక్యతకు ప్రతీక అయిన మన జాతీయపతాకంలో మూడురంగులు ఉన్నాయి. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ. తెలుపురంగు మధ్యలో అశోక చక్రం ఉన్నది. కాషాయ రంగు త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. తెలుపురంగు శాంతికి, సత్యానికి చిహ్నం. ఆకుపచ్చరంగు నమ్మకానికి, సమృద్ధికి, భూమికి సంకేతం. జెండా మధ్యలో నీలిరంగులో ఉన్న అశోక చక్రంలో 24 ఆకులు ఉన్నాయి. ఈ 24 ఆకులు, 24 గంటలకు, క్రమశిక్షణకు, ధర్మానికి సంకేతం. ఇది సూర్య బింబానికి సూచిక.

1. జాతీయ చిహ్నాలు రాయండి.

   ____________

2. అశోక చక్రంలో ఎన్ని ఆకులున్నాయి? అవి దేనిని సూచిస్తున్నాయి?

   ____________

3. జెండాలో కాషాయరంగు విశిష్టత రాయండి.

   ____________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) రాష్ట్ర పక్షి ఏది? దాని గురించి రాయండి.

______________________________

______________________________

(ఆ) జమ్మిచెట్టు ఆకులను గురించి నీకు తెలిసింది సొంత మాటల్లో రాయండి.

______________________________

______________________________

(ఇ) 'తంగేడుపువ్వు' గురించి రాయండి.

______________________________

______________________________



## IV. పదజాలం

(అ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

ఉదా: పుష్పం = లత జడలో చామంతి పుష్పం పెట్టుకున్నది.

చిహ్నం = ______________________________

నిర్ణయించు = ______________________________

పసుపు వర్ణం = ______________________________

(ఆ) "సోపతి" అనే పదంలో 'సో' తీసివేస్తే 'పతి' ఉంటుంది కదా! పతి అంటే మొగుడు అని అర్థం కూడా ఉంది. ఇట్ల ఒక అక్షరం తీసివేసినా అర్థం వచ్చే పదాలు ఉంటాయి.

కింది పదాలు చదువండి. వీటిలో ఇలాంటి పదాలు గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| భోజనం | ప్రబంధం | కపటం | సుమతి | టమాట |
| పకోడి | తామర | కవాటం | గమనం | కాపురం |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## V. సృజనాత్మకత

రాష్ట్ర చిహ్నాల బొమ్మలు గీయండి. వాటికి రంగులు వేయండి. వాటిని ప్రదర్శించండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది ఖాళీలలో సరైన ద్విత్వాక్షరాలు గుర్తించి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. అ ___ | 2. ని ___ న | 3. మొ ___ | 4. ము ___ |
| 5. క ___ | 6. అ ___ | 7. పి ___ | 8. గు ___ |
| 9. బి ___ | 10. అ ___ | 11. దు ___ | 12. దు ___ |
| 13. ప ___ | 14. కు ___ | 15. అ ___ | 16. నా ___ |

**(ఆ) కింది పదాలు ధారాళంగా, స్పష్టంగా చదవండి. ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| శక్తి | ధర్మం | మూర్ఖుడు | న్యాయం |
| వ్యక్తిత్వం | సూర్యరశ్మి | కృష్ణార్జునులు | ఖడ్గం |

**(ఇ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | డ్గ | ర్మ | ర్జు | న్యా | వ్య |
| త్వం | ర్య | శ్మి | ష్ణా | ర్ణ | క్ర |

పై అక్షరాలను గమనించారు గదా! ఇట్లా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఈ) పాఠం చదువండి. సంయుక్తాక్షర పదాలు వెతకండి. రాయండి.

## ప్రాజెక్టు పని



తెలంగాణ రాష్ట్ర చిహ్నాలైన జింక, జమ్మిచెట్టు, పాలపిట్ట, తంగేడుపువ్వులకు సంబంధించిన కథలు తెలుసుకొని చెప్పండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | రాష్ట్ర చిహ్నాల గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పేరా చదివి జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3. | రాష్ట్ర పక్షి గురించి, జమ్మిచెట్టు గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | రాష్ట్ర చిహ్నాల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |

### సూక్తి

గత చరిత్ర చదువడంతో పాటు భావి తరానికి చరిత్ర సృష్టించాలి.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 12. తోటతల్లి

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏం కనిపిస్తున్నవి? ఎవరెవరున్నారు?
* వాళ్లు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు?
* వాళ్లతో పాటు మీరు ఉండి ఉంటే ఏం చేస్తారు?

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



అదుగదుగో తోటతల్లి
మన పాలిట పాలవెల్లి
రమ్మని పిలిచెను గదరా
రామూ, సోమూ పదరా

తమ్ములార మనమంతా
తప్పక వెళ్లాలిరా
ఆటలతో పాటలతో
పూటలు గడపాలిరా....

ముందు ముందుగా దాగుడు
మూతలె ఆడాలిరా
పిమ్మట పాటలతో, తల
దిమ్మును వీడాలిరా....

ఆటపాటలైనాక
అలసి పోవునందాక
చిన్న చిగురు పాపలతో
వన్నెపూల బాలలతో

మనసు దీర మమతలూర
మాటలాడుదామురా
మంచి మంచి కథలను
మనమంతా విందామురా...

– డా॥ సి. నారాయణరెడ్డి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) తోట ఎట్లా ఉంటుంది? మీరు తోటకు పోతే ఏమేం చేస్తారు?



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) గేయాన్ని చదవండి. గేయంలోని ప్రాస పదాలు రాయండి.

ఉదా: తోటతల్లి    పాలవెల్లి

(ఆ) కింది పదాల్ని చదవండి. వీటిని సరిగ్గా రాస్తే పాఠంలోని గేయ పాదాలవుతాయి. సరిగా రాయండి.

వీడాలిరా, తల, ముందు, దాగుడు, ముందుగా, ఆడాలిరా, మూతలె, దిమ్మును, పిమ్మట, పాటలతో



### III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) మీరు ఆడుకొనే ఆటలు ఏవి? వాటిని మీరు ఎక్కడ ఆడుతారు?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) మీరు మీ మిత్రులతో ఏమేం మాట్లాడుతారు?

(ఇ) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.



## IV. పదజాలం

(అ) గేయంలోని "ముందు ముందు" అనే పదం ఉన్నది కదా! ఇట్లాంటి పదాలను పాఠంలో వెతకండి. అట్లాంటివి మీకు తెలిసిన పదాలు కూడా రాయండి.

ముందు ముందు

(ఆ) కింది పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

1. క్రికెట్ మైదానం ఆట

ఉదా:- క్రికెట్ ఆటను మైదానంలో ఆడుతారు.

2. టీచర్ తరగతి పాఠం

3. పొలం నాగలి పంట



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

(ఇ) ఆధారాలతో పదాలు కనుక్కోండి.

1. వర్షం వా ☐
2. ఏడు రోజులు వా ☐
3. నది కంటే చిన్నది వా ☐
4. వీడు కాదు వా ☐
5. వీధి వా ☐

## V. సృజనాత్మకత

బొమ్మ చూడండి. బొమ్మ ఆధారంగా కథ రాయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పదాలను ధారాళంగా, స్పష్టంగా చదువండి.

శాస్త్రం రాష్ట్రం జ్యోత్స్న ఈర్ష్య సామర్థ్యం సత్త్వం

(ఆ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.

స్త్రం ష్ట్రం త్స్న ర్ష్య ర్థ్య త్త్వం

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి. ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని "సంశ్లేష" అక్షరాలు అంటారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఇ) 11 వ పాఠంలో కొన్ని సంశ్లేష అక్షర పదాలు ఉన్నాయి. వెతికి రాయండి. చదువండి.**

____________ ____________ ____________

____________ ____________ ____________

## ప్రాజెక్టు పని



మనకు కనిపించే చెట్లు, పూల పేర్ల జాబితాను తయారు చేయండి. తరగతి గదిలో వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2. | గేయం ఆధారంగా గేయ పంక్తులను, ప్రాస పదాలను గుర్తించి రాయగలను. | ఔను / కాదు |
| 3. | గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | చిత్రం ఆధారంగా కథ రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

విద్యార్థులకు విద్య, వినయం, వివేకంతో పాటు ఆటపాటలు, శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కూడా అందించినపుడే సంపూర్ణ మూర్తిమంతులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారవుతారు.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**చదువు ఆనందించు**

# పక్షులు



పక్షుల చూడవె చెల్లెలా!
జ్ఞానం నేర్వర తమ్ముడా!! ॥ పక్షుల ॥

కావుకావు మని యరిచే కాకులు
ఏకతనేర్పే వెలుగు రేకలు
చిలుకలు పలికే కమ్మని మాటలు
తీపిని పంచే తేనెల ఊటలు ॥ పక్షుల ॥


గడ్డిపోచలను ఏరుక వచ్చెను
గిజిగాడల్లే గూడే నచ్చెను
ఒంటికాలిపై చేపల వేట
కొంగలె నిజముగ సహనపు కోట ॥ పక్షుల ॥

కూకూ యంటూ పలికింది
కోయిల నిన్నే పిలిచింది
స్వచ్ఛపు తెల్లని పావురము
శాంతికి తానే చిహ్నమ్ము ॥ పక్షుల ॥

రంగుల శోభతొ మెరిసింది
దివ్య పాలపిట్టగ విరిసింది
అందపు పింఛం పురి విప్పంగ
సుందర నెమలి నాట్య మాడంగ ॥ పక్షుల ॥

కిచకిచ మనియెడి పిచ్చుకలే
మనకందరికీ బహు మచ్చికలే
కొక్కొరొకో యను కోడిపిలుపులే
జగానికంతా మేలు కొలుపులే ॥ పక్షుల ॥








తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 13. మహాత్ముడు

**బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**

* చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?
* బాలునికి వాళ్ళ అమ్మ ఏమి ఇస్తున్నది? ఎందుకు ఇస్తున్నది?
* మీకు కూడా మీ అమ్మ ఇట్లాంటిది ఇస్తే మీరు ఏం చేస్తారు?


**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



"మీరు దేనికోసమో వెదుకుతున్నారు?" అని అడిగింది ఆమె.

"ఔను! నేను రాసుకునే పెన్సిల్ కనబడటం లేదు". అన్నాడు ఆయన మెల్లగా. అయితే "కొత్త పెన్సిల్ తీసుకోండి" అంటూ ఆమె పెన్సిల్ చేతికి ఇవ్వబోయింది.

"నేను కొత్త పెన్సిల్ కావాలని అడగలేదే!" అంటూ వెదకటంలో మునిగిపోయాడు ఆయన. చాలా సేపటికి కాగితాల మధ్య ఆ పెన్సిల్ దొరికింది. అది వేలెడంత కూడా లేదు. దాన్ని చూశాక ఆయన ముఖంలో చాలా సంతృప్తి కనిపించింది.

"ఇంత చిన్న పెన్సిల్‌కు అంత విలువ ఇవ్వాలా?" అని అడిగింది ఆమె.

"పనికొచ్చే ప్రతి వస్తువుకూ విలువ ఇవ్వాలి. పడేయకూడదు. దేనినైనా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి" అంటూ తన పుస్తకంలో రాసుకోసాగాడు.

పిల్లల్లారా! ఈ మాటలు అన్నది ఎవరో తెలుసా? ఎవరో కాదు, మన బోసినవ్వుల తాత 'గాంధీజీ'. మన దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం అహింసా మార్గంలో పోరాడిన మహనీయుడు. ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబరు 2వ తేదీన గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించాడు. ఆయన తండ్రి కరమ్‌చంద్ గాంధీ. తల్లి పుత్లీబాయి.

తల్లి పుత్లీబాయి ప్రతిరోజూ గాంధీకి ఎంతో ప్రేమతో కథలు చెప్పేది. ఆయన ఎంతో ఆసక్తితో వినేవాడు. గాంధీజీ ఆసక్తిని ఆయన తండ్రి గ్రహించాడు. ఆయన ఒక రోజున "శ్రవణ కుమారుని నాటకం" అనే పుస్తకాన్ని గాంధీజీకి కొనిచ్చాడు. గుడ్డివాళ్ళయిన తల్లిదండ్రులకు సేవచేసిన శ్రవణుని కథ గాంధీని బాగా ఆలోచింపజేసింది. తాను కూడ శ్రవణుని లాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నాడు. అప్పటినుంచి తల్లిదండ్రుల మాటను జవదాటేవాడు కాదు.

అట్లాగే ఒకసారి గాంధీజీ "సత్యహరిశ్చంద్ర" నాటకం చూశాడు. హరిశ్చంద్రుడు సత్యం కోసం పడిన కష్టాలను నాటకంద్వారా గాంధీజీ తెలుసుకున్నాడు. నాటి నుండి తానుకూడా సత్యాన్నే పలుకాలని నిర్ణయించుకున్నాడు. చిన్నప్పటి ఈ సంఘటనలు గాంధీజీ జీవితంలో చెరగని ముద్ర వేశాయి. జీవితంలో క్రమశిక్షణ, సత్యం, అహింస మొదలైన మార్గాలను ఆయన అనుసరించాడు.

ఒకరోజున గాంధీకి వచ్చిన ఉత్తరాలకు ఆయన కార్యదర్శి సమాధానాలు రాస్తున్నాడు. ఒక తెల్లకాగితం తీసి, చింపి రాయబోతున్నాడు. ఇదంతా గాంధీజీ గమనించాడు. కార్యదర్శిని మందలిస్తూ "కార్డుతో సరిపోయేదానికి కాగితం ఎందుకు? కవరు, అదనపు పోస్టేజీని ఎందుకు వృథాచేయడం?" అన్నాడు.

కార్యదర్శి పొదుపు విషయంలో గాంధీజీ దగ్గర మంచి గుణపాఠం నేర్చుకున్నాడు. ఏదైనా సరే అనవసరంగా వృథా చేయుటకు గాంధీజీ ఇష్టపడేవాడు కాదు. తనకు వచ్చే ఉత్తరాలలో వెనక వైపు ఖాళీగా ఉంటే అక్కడ కూడా రాసుకొనేవాడు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇట్లాగే సబర్మతి ఆశ్రమంలో అన్నం తినేచోట బోర్డు మీద "ఆశ్రమం ఆస్తి అందరిది. ఇది ఈ దేశంలో చాలా బీదవాళ్ళ ఆస్తిగా భావించాలని నేను ఆశిస్తున్నా" అని రాయించాడు.

"అవసరానికి మించి ఉప్పయినా సరే వడ్డించుకోవద్దు, నీరు కూడా వృథా చేయగూడదు" అని కూడా రాయించాడు. గాంధీజీ జీవితంలో తాను నమ్మిన విషయాలను ఆచరించేవాడు. ఏదైనా తాను ఆచరించిన తరువాతే ఇతరులకు చేప్పేవాడు.

గాంధీజీ తన పనులను తానే చేసుకొనేవాడు. ఆశ్రమంలో ఉంటూ పరిసరాలను తానే శుభ్రం చేసేవాడు. తన బట్టలకు కావలసిన నూలును తానే వడికేవాడు. తన బట్టలను తానే ఉతుక్కునేవాడు. బ్రిటిష్ వారు మన దేశాన్ని పాలించడం చూసి స్వాతంత్ర్యం కోసం కృషి చేశాడు. పోరాటంలో నాయకులను, ప్రజలందరినీ ఒకే తాటిమీద నడిపించాడు. గాంధీజీకి ఆయన భార్య కస్తూరిబాయి చేదోడువాదోడుగా ఉండేది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయనకు సహకరించింది. గాంధీజీ అంటరానితనం మహాపాపం అన్నాడు. మానవులందరూ ఒకటేనన్నాడు. అందరికీ మేలు జరగాలని కోరుకున్నాడు. సత్యం, అహింస, ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదల అన్నవి గాంధీని గొప్ప నాయకుడిని చేశాయి. అందువల్లనే ఆయన మహాత్ముడు అని పేరుపొందాడు.





## ఇవి చేయండి

### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గాంధీ సత్యహరిశ్చంద్ర నాటకం చూశాడు కదా! మీరెప్పుడైనా నాటకాలు చూశారా? మీరు చూసిన నాటకాల గురించి చెప్పండి.

(ఆ) పొదుపు విషయంలో గాంధీజీ కథ ద్వారా మీరు ఏం తెలుసుకున్నారు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) "తాను కూడా శ్రవణునిలాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నాడు" ఈ వాక్యమున్న పేరా మీ పాఠంలో ఎక్కడున్నదో చదువండి. దానికింద గీతలు గీయండి.

(ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పులను (✓) గుర్తించండి.

1. గాంధీజీ తల్లి పుత్లీబాయి. ( )
2. గాంధీజీ బందరులో పుట్టాడు. ( )
3. గాంధీజీ తన పనులను తానే చేసుకునేవాడు. ( )
4. 1969 అక్టోబరు 2వ తేదీన గాంధీజీ జన్మించాడు. ( )
5. సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ ఉండేవాడు. ( )

(ఇ) కింది జాబితాను చదువండి. మీరు సొంతంగా చేసుకునే పనులకు (✓) ఉంచండి. ఇతరుల సహాయంతో చేసుకునే పనులకు (✗) ఉంచండి.

| | |
|---|---|
| పళ్లు తోముకోవడం | |
| స్నానం చేయడం | |
| అన్నం తినడం | |
| పాఠశాలకు తయారు కావడం | |
| ఇంటి దగ్గర చదువడం, రాయడం, లెక్కలు చేయడం | |
| సంచిలో పుస్తకాలు సదురుకోవడం | |
| పుస్తకాల సంచి చినిగిపోతే కుట్టుకోవడం | |
| ఆట వస్తువులను సరిగా ఉంచుకోవడం | |
| తల దువ్వుకోవడం | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

**(అ) గాంధీజీ పాఠం వల్ల నువ్వు తెలుసుకొన్న విషయాలు ఏమిటి?**

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

**(ఆ) కింది వాటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలి. ఎందువల్ల?**

1. నీరు : ______________________________

______________________________

2. ఆహారం : ______________________________

______________________________

3. విద్యుత్తు : ______________________________

______________________________



## IV. పదజాలం

**(అ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి తగిన అర్థాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లలో చూపించండి.**

1. గాంధీజీ <u>అహింస</u> మార్గంలో నడిచి, స్వాతంత్ర్యాన్ని సాధించాడు. (     )

   ఏ. సంతోషం    బి. బాధపెట్టడం    సి. హింసలేని

2. తాగే నీటిని <u>వృథా</u> చేయగూడదు. (     )

   ఏ. ఆడుకోవడం    బి. పాడుకోవడం    సి. అనవసరంగా వాడడం

3. మన దేశానికి పేరు తెచ్చిన వివేకానందుడు <u>మహనీయుడు.</u> (     )

   ఏ. గొప్పవాడు    బి. చెడ్డవాడు    సి. సామాన్యుడు

SCERT TELANGANA




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) రాయడానికి ఉపయోగించే వస్తువుల పేర్లు రాసి వాటితో ఏమేమి రాస్తారో వాక్యాలు రాయండి.

ఉదా: స్కెచ్ పెన్నులతో చార్ట్ మీద రాస్తాం.






## V. సృజనాత్మకత

గాంధీజీ బొమ్మ గీయండి. రంగులు వేయండి. ఆయన గురించి రాయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలు అంటే ఏమిటో తెలుసుకున్నారు కదా! పాఠం చదివి ఆ అక్షరాలున్న పదాల కింద గీత గీయండి.

(ఆ) గీత గీసిన పదాల నుండి ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలున్న పదాలను వేరు చేసి పట్టికలో రాయండి.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రాజెక్టు పని



మీ వస్తువులు ఎక్కడైనా పోగొట్టుకొని తిరిగి ఎవరైనా తెచ్చి ఇస్తే వారికి కృతజ్ఞతలను ఏ ఏ భాషలలో ఏమని చెబుతారో తెలుసా? తెలుసుకొని రాయండి.

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గాంధీజీ పొదుపు గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా తప్పు, ఒప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | నీరు, ఆహారం, విద్యుత్తును ఎందుకు పొదుపు చేయాలో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గాంధీజీ బొమ్మ గీసి రంగులువేయగలను. ఆయన గురించి రాయగలను. | ఔను / కాదు |



## సూక్తి

ఉన్నతమైన ఆదర్శం ఉండటం, దాన్ని చేరుకోడానికి ఓపిక, కష్టపడటం, మన జీవిత సూత్రంగా ఉండాలి.

– డా. బి. ఆర్. అంబేద్కర్

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# ఆట బతుకు

## చదువు ఆనందించు

పుంగిరులు పూయంగ
పూబంతు లాడంగ
గుడిగుంచ మాడంగ
చెడుగుడులు దూకంగ
ఆరి తేరిన పిల్లలూ ఆల్లు
– పెరిగేటి నెల పొడుపులు

వన్నె వన్నెల పురుగు
జింగన్న దొరికింది
అగ్గిపెట్టెలో దాచి
ఆడుకుంటారంట
బంతి ఆకునే తెచ్చిరీ దానికి
– బువ్వ అని తినిపిచ్చిరి

ముక్కు గిల్లే ఆట
చక్కనీ పూ పేర్లు
మెల్లగొచ్చీ గిల్లె
చక్కని పాపెవరు
స్పర్శతో పసిగట్టిరీ పిల్లలు
– ప్రతిభ మాటేమందుము

చిర్రగోనే గోటి
సూటి నేర్పెడి ఆట
చిత్తు బిల్లాడుతూ
నడక నేర్చిన తీరు
ఆటల్లో బ్రతుకున్నదీ పిల్లలకు
– పాటల్లో తెలివున్నది





తాటి కాయలు రెండు
బండి చక్రాలంట
మూడు మూలల బండి
ముందుకొక తాడంట
చిన్న పిల్లలు ఎక్కగా గుంజిరి
– బాటసాగెను చక్కగ

కార్తె గుర్తుకు పేరు
ఆరుద్ర పురుగంట
కుంకుమై మెరువంగ
పట్టువలె మురువంగ
గుండె జేబులో దాచిరీ గుట్టుగ
– తోటి వాళ్ళకు చూపిరి

తుడుమాట గుప్పెట్లో
తెలుపాలి ఏముందో
ఇటు నుండి వచ్చాడు
ఏమి తెచ్చుంటాడు
ఊహలతో విహరించిరీ పిల్లలు
– ఉన్నదే చెప్పేసిరి.







తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ


SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 14. చెట్టు కోరిక

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏం కనిపిస్తున్నది?
* ఏనుగును చీమ అట్లా లేపగలుగుతుందా?
* చీమ ఏనుగును ఎత్తినప్పుడు ఏనుగుకు ఎట్లా అనిపించి ఉంటుంది? చీమ ఏమనుకుంటున్నది?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన చిన్న మామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్యల నుంచి దూరడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మల మీద కూర్చోవడమంటే పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్ల తొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడుతలు పైకీ, కిందికీ తిరుగుతూ సంబురంగ ఉండేవి. వీటన్నిటితో చెట్టు సోపతి చేసుకున్నది. ఇవన్నీ చెప్పే ముచ్చట్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ఒకరోజున చెట్టు "మీరు ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అని పక్షులను అడిగింది. "గూడు కట్టడం కోసం గడ్డి, పుల్లలు ఏరుకొస్తున్న" అన్నది ఒక పక్షి. ఇంకొక పక్షి, "ఆహారం కోసం నేను తిరగని చోటు లేదు. చివరికి ఒక పాప తినడానికి కొన్ని గింజలు పెట్టింది" అని సంబురంగా చెప్పింది.

ఈ లోపల కోతులు వచ్చాయి. "ఎక్కడనుంచి వస్తున్నారు?" అని కోతులను అడిగింది చెట్టు. కోతులు, "మేము ఈరోజు గుడికి వెళ్లాం. అక్కడ అరటి పండ్లు, కొబ్బరి ముక్కలు దొరికాయి. దారిలో జామపండ్ల తోటకు పోయాం. ఆ తోటలో పండ్లు తెంపుకొని తిన్నాం. అక్కడే టోపీలు అమ్ముతున్న ఆయన దగ్గర టోపీలన్నీ గుంజుకొచ్చినం. ఇదిగో! మా నెత్తుల మీద చూడు", అంటూ టోపీలను చూపించాయి.






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిన్నమామిడి చెట్టు నవ్వింది. "మీరు భలే గమ్మత్తు చేస్తున్నారే!" అన్నది. అంతలో చీమలు బారులు కట్టి తొర్రలోకి రావడం చూసింది. చీమల్ని అడిగింది చెట్టు. "మీరు ఎక్కడికి పోయివస్తున్నారు?" అని. అందుకు చీమలు, "వచ్చేది వానాకాలం కదా! ముందు చూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం" అని చెప్పాయి. "ఊళ్ళో పిల్లలకు ఉసిరికాయలు తెంపి ఇచ్చాం. మేమూ కొన్ని తిని వస్తున్నాం" అని ఉడుతలు కూడా చెప్పాయి.

అందరూ వెళ్ళిపోయాక ఒంటరిగా మిగిలిపోయిన చిన్నమామిడి చెట్టు నిట్టూర్చింది. "నేనెప్పుడూ ఎక్కడికీ పోలేను" అని కండ్లల్ల నీళ్ళు తెచ్చుకున్నది. "ఏడువకే, నా చిన్ని చెట్టా" అని పక్క నున్న పెద్దచెట్టు ఊరుకోపెట్టింది. "మనం చెట్లం, ఒకచోట నిలకడగ నిటారుగా నిలిచి ఉంటా. మనం పక్షులకు, ఉడుతలకు, కీటకాలకు, ఇంకా అనేక జీవులకు నివాసం కల్పిస్తాం. మనం ఇట్లా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలు, పండ్లు ఎట్లా భరిస్తాం? మనం భూమిని పట్టుకొని ఉండకపోతే మట్టి కొట్టుకపోదా?" అన్నది పెద్దచెట్టు.

"వీటితో నాకేం సంబంధం?" అని చిన్న చెట్టు నారాజైంది.

"నాకు కూడా పక్షుల్లా, కోతుల్లా, చీమల్లా తిరగాలని ఉన్నది. ఎగరాలని ఉన్నది" అని చిన్న చెట్టు అనుకున్నది. "నిజంగా అట్లా జరిగితే ఎంత మంచిగుండేదో!" అని చిన్న చెట్టు వాపోయింది. అట్లా జరగాలని వనదేవతను కోరుకున్నది. చిన్నచెట్టు అట్లా అనుకుందో లేదో, చెట్టు వేర్లు భూమిలో కదిలాయి. భూమి పైకి వచ్చాయి.

'అరే....! నేను కూడా నడుస్తున్నా" అని చెట్టు సంతోషపడ్డది. "నేనింక ప్రపంచమంతా చూసి వస్తా," అనుకుంటూ చిన్నచెట్టు అడవిలోంచి బయలుదేరింది.

చెట్టు అట్లా నడుచుకుంటూ పోతున్నది. దానికి రోడ్డుపక్కన వంట వండుకొంటున్న వాళ్ళు కనిపించారు. నడిచే చెట్టును చూసి భయపడి పారిపోయారు. చిన్న చెట్టు నవ్వుకున్నది.

అది నిప్పును చూసింది. ఇదెట్లా ఉంటదో? చూద్దామని ఒక కొమ్మను నిప్పుమీదకు వంచింది. నిప్పు తగలగానే కొమ్మ అంటుకున్నది. మంటలు మీదికి లేవడం మొదలైంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


"అమ్మో మంట! అమ్మో బాధ!" అనుకుంటూ ఏడ్చింది. "కాపాడండి! కాపాడండి!" అని మొత్తుకున్నది. పక్షులు ఈ చెట్టు అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి గాలికి చెప్పాయి. మా స్నేహితుణ్ణి కాపాడమని వేడుకున్నాయి. గాలి దబదబా పోయి ఒక మేఘాన్ని ఇటు దిక్కు తెచ్చింది. దాంతో మబ్బు వచ్చింది. వాన కురువడం మొదలుపెట్టింది. మంట ఆరిపోయింది. చెట్టు "హమ్మయ్య!" అని దమ్ము తీసుకున్నది. చెట్టు మళ్ళీ ముందుకు నడిచింది. దాని కొమ్మలు చాలా కాలిపోయాయి. దాని అందం కూడా తగ్గిపోయింది. అట్లా నడుస్తూ నడుస్తూ మిట్టపల్లి అనే ఊరు చేరుకున్నది.

జీవితంలో ఇంతవరకు అది ఊరు ఎట్లా ఉంటుందో చూడలేదు. అందుకని అది ఆశ్చర్యంతో అట్లా చూసుకుంటూ నిలబడ్డది. ఇంతలో కట్టెలు కొట్టుకొనేవాళ్ళు ఇద్దరు నడుస్తున్న చెట్టును చూశారు. దగ్గరకొచ్చి కొమ్మలు విరుచుడు మొదలు పెట్టారు. చెట్టెక్కి కాయలు తెంపుకోసాగారు.

"అయ్యయ్యో! ఎవరైనా వచ్చి నన్ను కాపాడండి" అని చెట్టు మొత్తుకున్నది. ఆ మొత్తుకునుడు గండు చీమలు విన్నాయి. వెంటనే బయటికి వచ్చాయి. కట్టెలు కొట్టేవాళ్ల పెయ్యి మీదికి పాకి బాగా కుట్టాయి. వాళ్ళు భయపడి పారిపోయారు. చిన్న మామిడిచెట్టు తన రూపం చూసుకుని బాధపడుతూ ముందుకుసాగింది. తొవ్వలో దానికి బాగా దూపైంది, ఆకలైంది. కాని దాని ఆకలి తీర్చేవారే లేరు. చెట్టు బాధతో ముందుకు సాగింది. రోడ్డు మధ్యలో నడుస్తున్న చెట్టును చూసి అందరూ తికమక పడ్డారు. చెట్టును తప్పించే ప్రయత్నంలో బస్సులు, కార్లు, బండ్లు ఒకదానికొకటి గుద్దుకున్నాయి.

చెట్టును పోలీసాయన చూశాడు. "చెట్టు రోడ్డుమీద నడువరాదు" అంటూ చిన్నచెట్టును గొరగొర గుంజుకపోయాడు.

"అయ్యో! అయ్యో! సాయం చేయండి. నన్ను కాపాడండి". అని చిన్నచెట్టు గట్టిగా ఏడ్చింది. ఈసారి కోతులు చెట్టును కాపాడ్డానికి ఉరికురికి వచ్చాయి. పోలీసాయన మీదకు దూకబోయాయి. పోలీసాయన కోతులను తరిమికొట్టాడు. అదను చూసి చెట్టు కూడ ఉరికింది. ఉరికి ఉరికి తిరిగి అడవికి చేరింది. తనకు నడక వద్దేవద్దని వనదేవతను వేడుకున్నది.



పక్కనున్న పెద్దచెట్లు "నువ్వు చాలా మారిపోయావు. విశాల ప్రపంచాన్ని చూశావా? కోరిక తీరిందా? ఎట్లున్నది?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాయి.

"ఈ అడవిలో ఉన్నంత సుఖం ఇంకెక్కడా లేదని తెలుసుకున్నా, బుద్ధి వచ్చింది" అని చెట్టు చెప్పింది. కొంత కాలానికి చిన్న మామిడిచెట్టుకు కొత్త చిగుళ్ళు మొలిచాయి. కొత్త కొమ్మలు పెరిగాయి. అన్ని జీవులకూ అది నీడనిస్తూ వాటితో ఆనందంగా జీవించసాగింది.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) మీరే చెట్టు స్థానంలో ఉంటే ఏమి కోరుకొనేవారు? ఎందుకు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి.

(అ) కింది వాక్యాలు చదువండి. ఎవరు ఎవరితో అన్నారో పాఠం చదివి చెప్పండి. రాయండి.

1. నిజంగా అట్లా జరిగితే ఎంత మంచిగుండేదో!
2. ముందుచూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం.
3. గూడు కట్టుకోవడం కోసం గడ్డిపుల్లలు ఏరుకొస్తున్న.
4. మనం ఇట్లా ఒకచోట నిలిచి ఉండకపోతే కాయలు, పండ్లు ఎట్లా భరిస్తాం?
5. దారిలో జామపండ్ల తోటకు పోయాం.

(ఆ) కింది పేరాలో గీతగీసిన పదాలలో అక్షరాలు తారుమారైనాయి. పాఠం చదివి అక్షరాలు సరిచేసి రాయండి.

అమ్మో మంట! అమ్మో ధబా! అనుకుంటూ ఏడ్చింది.. "కాపాడండి! కాపాడండి!" అని మొత్తుకున్నది. లుక్షుప ఆ అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి లిగా కి చెప్పాయి, మా ణ్ణితుహిస్నే కాపాడమని వేడుకున్నాయి. గాలి దబదబ పోయి ఒక న్నిఘామే ఇటు దిక్కు తెచ్చింది. దాంతో నవా కురవడం మొదలుపెట్టింది. టమం ఆరిపోయింది. చెట్టు య్యమ్మహ అని దమ్ము తీసుకున్నది.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) చిన్న మామిడిచెట్టు నడవడం మొదలుపెట్టాక ఏం జరిగింది?

______________________________

______________________________

______________________________

(ఆ) మీరు చెట్టులాగా కదలకుండా ఒకేచోట ఉంటే ఎట్లా ఉంటుందో రాయండి.

______________________________

______________________________


______________________________



## IV. పదజాలం

(అ) సూచనల ఆధారంగా గళ్లు పూరించండి.

1. వెన్నెలనిచ్చే మామ
2. కారాన్ని ఇచ్చే కాయ
3. కొక్కొరొక్కో అనేది
4. అందరూ వేడుకగా చేసుకొనేది
5. వారానికి రోజులు



| | | | | |
|---|---|---|---|---|
| | | మా | | |
| | | మి | | |
| | | డి | | |
| | | పం | | |
| | | డు | | |

(ఆ) వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలు చూడండి.

రాము బండి ఎక్కాడు. అట్లాంటి బండ్లు వరుసగా పోతున్నాయి.

పై ఏకవచనం పదం 'బండి', బహువచనంలో 'బండ్లు' గా మారింది. చూశారా?

**కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.**

| | | |
|---|---|---|
| బడి .................. | కీలు .................. | రోలు .................. |
| పండు .................. | గుండు .............. | గుడి .................. |
| కన్ను .................... | కాలు .................. | పెన్సిలు ............... |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## V. సృజనాత్మకత

బొమ్మను చూసి
కథను ఊహించి
రాయండి.





## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పట్టికలో ఉన్న ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను గుర్తించి, వేరుచేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కర్మ | ఎద్దు | సున్నం | హస్తం | కర్పూరం |
| స్త్రీ | వర్షం | శాస్త్రం | నల్లి | జ్యోత్స్న |
| సామర్థ్యం | రెప్ప | అత్త | ఈర్ష్య | సూర్యుడు |
| అగస్త్యుడు | దర్శనం | రాట్నం | పచ్చిక | సత్త్వం |

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| [redacted] | | |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) పాఠం చదివి సంయుక్తాక్షర పదాలున్న వాక్యాలు రాయండి.**

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________

## ప్రాజెక్టు పని



పాఠంలోని చెట్టు, పక్షి, కోతి, ఉడుత, పాత్రలకు మాస్కులు తయారు చేయండి.

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | చెట్టు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా పేరాలోని పదాలను సరి చేయగలను. | ఔను / కాదు |
| 3. | చెట్టు నడువడం మొదలు పెట్టాక ఏం జరిగిందో సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బొమ్మను చూసి కథను ఊహించి రాయగలను. | ఔను / కాదు |

### సూక్తి

ఆశకు అంతు ఉండదు. దురాశ దు:ఖానికి చేటు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చదువు ఆనందించు

# కొబ్బరి బొండం

**అంకెలు ఉన్న చోట బొమ్మల పేర్లతో కథ చదువండి.**




అడవిలో ఒక 1 ఉండేది. అది ఒకరోజు 2 కింద నిద్రపోతున్నది. ఉన్నట్టుండి 'దబ్బు' మని చప్పుడు వినబడ్డది. 1 ఉలిక్కిపడి నిద్రలేచింది. చప్పుడు ఎందుకయిందని అటు ఇటు చూసింది. మళ్లా పడుకున్నది. ఇంతట్ల 'దబ్బు'మని మళ్లా చప్పుడయ్యింది. లేచి చుట్టు చూసింది. ఆకాశం విరిగి పడుతున్నదని అనుకున్నది. వెంటనే భయంతో ఉరికింది. అట్లా పోతుంటే దానికొక 3 కనబడ్డది. 3 , 1 ను 'ఏమైంది? ఎందుకు ఉరుకుతున్నావు?' అని అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది. ఉరుకురుకు,' అని అన్నది. 3 , 1 ఉరుకడం మొదలు పెట్టాయి. వీటికి 4 ఎదురైంది. 'ఆగండాగండి! ఎందుకు ఉరుకుతున్నారు?,' అని 4 అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది' నువ్వు కూడ ఉరుకు', అని 3 చెప్పింది. 4, 3, 1 ఉరుకుతున్నాయి. వీటికి ఒక 5 కలిసింది. 'ఏమైంది? ఎందుకు ఉరుకుతున్నారని' 5 అడిగింది. 4 ,'ఆకాశం విరిగి పడుతున్నది, అందుకే ఉరుకుతున్నాం' అని చెప్పింది. 4 , 3 , 1 తో పాటు 5 కూడ ఉరికింది. కొంత దూరం ఉరికినాక వాటికి 6 ఎదురైంది. 6 వాటిని 'ఎందుకు ఉరుకుతున్నారు? ఏమైంది?' అని అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది అందుకే ఉరుకుతున్నాం' అని 5 ఆయాసపడుకుంటూ చెప్పింది. 6 ఆశ్చర్య పోయింది. 'ఆకాశం విరిగి పడ్డప్పుడు నువ్వు చూశావా?' అని 6 అడిగింది. 'నేను చూడలేదు నాకు 4 చెప్పింది' అని 5 అన్నది. 'నువ్వు చూశావా?' అని 4 ని అడిగింది. 4 'నాకు 3 చెప్పింది,' అని అన్నది. 3 ను అడిగితే, నాకు 1 చెప్పింది, అని అన్నది.

'ఆకాశం విరిగి పడ్డదని నీకు ఎట్లా తెలుసు? నువ్వు చూశావా?' అని 6 , 1 ను అడిగింది. అప్పుడు 1 ఇట్ల చెప్పింది. 'నేను 2 కింద నిద్రపోతుంటే దబ్బుమని చప్పుడైంది. దాంతో "ఆకాశం విరిగి పడ్డది కావచ్చు అనుకున్నాను" అని చెప్పింది. 'ఆ 2 కిందికి పోయి చూద్దాం!' అని 6 అన్నది. అన్నీ కలిసి 2 దగ్గరకు పోయి చూశాయి. అక్కడ పెద్ద 7 కనబడ్డది. మళ్ల దబ్బుమని 7 కింద పడ్డది. వెంటనే 1 'అగో! మళ్ల చప్పుడయ్యింది ఆకాశం విరిగి పడుతున్నది, ఉరకండి' అన్నది. అప్పుడు 6 , 7 ను చూపిస్తూ, 'ఇదేనా విరిగిపడ్డ నీ ఆకాశం?' అని 1 తో అన్నది. 1 సిగ్గు పడ్డది. మిగిలిన జంతువులన్నీ తమ తెలివి తక్కువతనానికి ముసిముసిగా నవ్వుకున్నాయి.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పదాలు - అర్థాలు

**అ**

| | | |
|---|---|---|
| అతిశయము | - | గొప్పదనం, అభివృద్ధి |
| అధికులు | - | గొప్పవారు |
| అధిరోహించుట | - | ఎక్కుట |
| అనువు | - | అనుకూలము |
| అబ్బు | - | లభించు, కలుగు |
| అభినందనలు | - | మెచ్చుకోలు, పొగుడు |
| అమృతము | - | దేవతల ఆహారం |
| అల్పుడు | - | నీచుడు |
| అవని | - | భూమి |
| అహింస | - | హింస చేయకుండుట/ సాధుగుణం |

**ఆ**

| | | |
|---|---|---|
| ఆడంబరం | - | గొప్పదనం |
| ఆత్మవిశ్వాసం | - | ధైర్యం, తనమీద తనకు నమ్మకం |
| ఆబాలగోపాలం | - | చిన్నపిల్లల నుండి పెద్దల వరకు |
| ఆలింగనం | - | కావలించుకొను, కౌగిలింత |
| ఆశీర్వాదం | - | దీవెన |
| ఆసక్తి | - | శ్రద్ధ |
| ఆసరా | - | తోడు |
| ఆస్థానం | - | కొలువు, నిలయం |

**ఇ**

| | | |
|---|---|---|
| ఇరుమారు | - | రెండుసార్లు |

**ఈ**

| | | |
|---|---|---|
| ఈనుట | - | ప్రసవించుట, కనుట |

**ఉ**

| | | |
|---|---|---|
| ఉత్సవం | - | పండుగ |
| ఉనికి | - | ఉండుట, స్థితి |
| ఉర్వి | - | భూమి |

**ఊ**

| | | |
|---|---|---|
| ఊసులు | - | మాటలు |

**ఎ**

| | | |
|---|---|---|
| ఎగాదిగా | - | పైకి కిందికి చూసుడు |
| ఎన్నుట | - | లెక్కించుట, వెతుకుట |

**క**

| | | |
|---|---|---|
| కంచు | - | గంట ( శబ్దం) కొరకు ఉపయోగించు లోహం |
| కట్టుబాటు | - | నియమం |
| కఠినము | - | కష్టము |
| కనకము | - | బంగారం |
| కప్పురము | - | కర్పూరము |
| కల్యాణం | - | పెండ్లి |
| కాచి | - | వేడిచేసి |
| కాపురం | - | కుటుంబం |
| కృషి | - | శ్రమ |
| కొదువ | - | తక్కువ |
| కోన | - | అడవి |
| కోలాహలం | - | సందడి |

**గ**

| | | |
|---|---|---|
| గారాలు | - | అతిగా ప్రేమ చూపటం |
| గిట్టుట | - | నశించుట |
| గుమ్మి | - | ధాన్యం నిలువ చేసేది |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఘ

| | | |
|---|---|---|
| ఘనంగా | - | గొప్పగా |

## చ

| | | |
|---|---|---|
| చనువు | = | ప్రేమ, దగ్గరితనం |
| చెలిమె | = | నీటి గుంట |

## జ

| | | |
|---|---|---|
| జగం | = | లోకం, ప్రపంచం |
| జన్మదినం | - | పుట్టినరోజు |
| జన్మించుట | = | పుట్టుట |
| జాడ | - | గుర్తు, తోవ |
| జాము | = | ప్రతిమూడు గంటల సమయం ఒకజాము |
| జాలి | = | దయ |

## త

| | | |
|---|---|---|
| తండా | - | గుంపు, వాడ |
| తడబడు | = | తికమక |
| తావు | = | చోటు, స్థానం |
| తీర్థయాత్ర | = | పుణ్య క్షేత్రాలకు వెళ్ళుట |
| తొవ్వ | = | దారి, బాట |
| తోచు | = | ఆలోచన వచ్చు |

## ద

| | | |
|---|---|---|
| దరిచేరు | = | దగ్గరకు వచ్చు |
| దీనులు | = | పేదవారు |
| ద్వీపం | = | చుట్టూ నీరు ఉండి మధ్యలో భూమి ఉండే ప్రదేశం |
| దీక్ష | - | కట్టుబాటు, నియమం |
| దురాలోచన | = | చెడ్డ ఆలోచన |
| దూరడం | = | లోపలికి పోవటం |
| ద్వేషం | = | పగ |

## ధ

| | | |
|---|---|---|
| ధనము | = | సంపద, డబ్బు |
| ధర | - | భూమి, ధరణి |

## న

| | | |
|---|---|---|
| నారాజు | = | బాధ, అసంతృప్తి |
| నిటారుగ | = | నిలువుగ, సక్కగ |
| నిమజ్జనం | = | అనపటం, నీళ్ళల్లో వేయడం |
| నిలకడ | = | స్థిరం |
| నిల్వ | = | దాచుట |
| నివాసం | = | నివసించుస్థలం, ఇల్లు |
| నృత్యం | - | నాట్యం |
| నేస్తాలు | = | సోపతోళ్ళు, మిత్రులు |
| నైవేద్యం | = | నివేదించడానికి తెచ్చిన వస్తువు / పదార్థం |

## ప

| | | |
|---|---|---|
| పరగణాలు | = | భూమిలో కొంత భాగం |
| పరిచయం | = | ఎరుక |
| పరులు | = | ఇతరులు |
| పసందు | = | ఇష్టం |
| ప్రతిభ | = | నేర్పు |
| ప్రతీక | - | గుర్తు |
| ప్రత్యక్షంగా | = | ఎదురుగా |
| ప్రావీణ్యత | = | నేర్పు, నిపుణత |
| పీడించుట | - | బాధించుట |
| పుత్తడి | = | బంగారం |
| పురస్కరించుట | = | సన్మానించుట |
| పుష్పం | = | పువ్వు |
| పెరడు | = | ఇంటివెనుక స్థలం |
| పొదరిల్లు | = | తీగలన్నీ పారి అల్లుకున్న ఇల్లు |


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పోకడలు - విధానాలు

### బ

బింకము - గర్వము, బడాయి

బేల - అమాయకత్వం

### భ

భాగ్యాలు - సంపదలు

### మ

మక్కువ - ఇష్టం

మత్తడి - అలుగు, చెరువు నిండినప్పుడు నీరు పొంగి బయటకు వచ్చే స్థలం

మది - మనసు

మహాత్ముడు - గొప్పవాడు

మార్గము - బాట, తొవ్వ

ముచ్చు - దొంగ

ముమ్మారు - మూడుసార్లు

మురిపెం - సంతోషం, ఆనందం

మేలిమి - స్వచ్ఛమైన

మొగులు - మబ్బు, మేఘం

మొత్తుకొను - అరచు, అరవటం

### ర

రమణీయత - అందం

### ల

లింగోద్భవం - లింగం పుట్టుక

### వ

వధ - చంపు

వన్నె - రంగు, అందం

వర్ధిల్లు - అభివృద్ధి చెందు

వలస - బతుకు దెరువు కోసం ఉన్న ఊరు వదిలిపోవడం

విజ్ఞులు - తెలివి గలవారు

విరించి - బ్రహ్మ, విధాత

వృథా - వ్యర్థం

వెతలు - బాధలు

వేము - వేప

### ష

షడ్రుచులు - ఆరు రుచులు (తీపి, కారం, పులుపు, ఉప్పు, చేదు, వగరు)

### స

సందర్శకుడు - చూచుటకు వచ్చిన వాడు

సంప్రదాయము - తరతరాలుగా వస్తున్న ఆచారం

సంబురం - సంతోషం

సంహరించుట - చంపుట

సజ్జనుడు - మంచివాడు

సద్గుణం - మంచిగుణం

సన్మానం - గౌరవం

సమకూరు - లభించు

సమయస్ఫూర్తి - అప్పటికప్పుడు అవసరానికి అనుగుణంగా నడుచుకోవటం

సమీపం - దగ్గర

సాధన - అభ్యాసం

సేలు - చేలు

సొగసు - అందం



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com